# పేదరిక నిర్మూలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



- క్షేత్రస్థాయిలో పథకాలు చేరవేసేందుకు వికసిత్
- భారత్‌సంకల్పయాత్ర కేంద్ర మంత్రి ఆర్కేసింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ

పేదరిక నిర్మూలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి రాజ్‌కుమా ర్‌సింగ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు వికసిత్

16లో...





వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 22, జనవరి 2024 — 16 పేజీలు


# అంతా.... రామమయం



- నేడు అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ
- వాడవాడల భక్తిభావం
- నెలరోజులుగా ఇంటింటికి అక్షింతల పంపిణీ
- నేడు ఇంటింటీ 'దీపావళి' చేసుకునేందుకు సిద్ధమవుతున్న ప్రజలు
- జిల్లాలో శోభాయాత్రలు, అన్నదానానికి ఏర్పాట్లు
- జిల్లాలో ఆలయాల శుద్ధి

### ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు..

విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా జిల్లాలోని రామాలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాల పరిశుభ్రత కార్యక్ర మాలు నిర్వ హించారు. అలాగే ఆలయా లకు, ఇళ్లకు మామిడి తోర ణాలతో అలంకరించడంతో పండుగా వాతవరణం నెలకొంది.

ప్రభాతవార్త, వరంగల్ :

శ్రీరామ జయరామ జయజయ రామ.. ఈ తారకమంత్రమే ప్రస్తుతం వాడవాడల మార్మోగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల ఆరాధ్యదైవం, ఆదర్శనీయుడు శ్రీరామచంద్రుడు. 500 ఏళ్లుగా ప్రతీ ఒక్కరు కలగంటున్న అయోధ్య శ్రీరామజన్మభూమిలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం చేయనున్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న ఈ క్రతువులో ప్రధాని మోదీతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాధువులు, భక్తులు భారీగా పాల్గొననున్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ పురస్క రించుకుని దేశవ్యాప్తంగా వాడవాడలా, ఇంటింటా ఆ అద్భుత క్షణాల కోసం అతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లాలో అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అక్షింతలను అందుకున్న భక్తులు జై శ్రీరామ్ అంటూ ఆనంద పరవ శంలో మునిగి పోయారు. సోమవారం బాలరాముడి ప్రతిష్ఠ చేస్తుండడంతో పల్లె నుంచి పట్నం వరకు ఊరువాడలో ఉత్స వాలు చేసుకునేందుకు సిద్ధమ వుతున్నారు.

### శోభయాత్రలు, ర్యాలీలు..

అయోధ్యలో సోమవారం విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరగనుండగా ఈ క్రమంలో భక్తులు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిష్ట జరిగే సమయం లోనే శోభాయాత్రలు, భజనలతో ప్రదర్శనలు నిర్వహించేందుకు సిద్ధమ వుతున్నారు. ఈ క్రతవును ప్రత్యేకంగా వీక్షించే భక్తుల కోసం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక స్ర్కీన్ సిద్ధం చేశారు. అయోధ్య శ్రీరామమందరింలో బాల రాముడి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు పండుగా వాతవరణంలో

వివరాలు 2లో..

# ఓరుగల్లు కాకతీయ.... టెక్స్‌టైల్ పరిశ్రమలో మెగా.. కుంబకోణం ?



- బిఆర్ఎస్ బినామీలు కోట్లు కొల్లగొట్టారు
- అసైన్డ్ భూములకు రైతు పాసుబుక్కులు
- రైతులకు సగం, అధికారులకు సగం
- సహకరించిన నాటి ఆర్డీవో
- పైకి సిన్సియర్ పేరు ఉన్న అధికారి
- లోన మాత్రం అవినీతి మహిమలు
- పైకం, ప్రమోషన్ పొందిన అట్టి అధికారి
- ఇంకాపరిహారం అందక కోర్టు మెట్లెక్కిన అన్నదాతలు
- సమగ్ర విచారణ జరిపించండి సీఎం రేవంత్‌రెడ్డికి రైతుల విజ్ఞప్తి

వివరాలు 2లో..

# సారలమ్మ గుడిని అభివృద్ధి చేయలేకపోవడం నిర్లక్ష్యమే

- కన్నెపెల్లి గ్రామంపై సవతి తల్లి ప్రేమెందుకో...?
- శిథిలావస్థలో సారలమ్మ జాతర వెళ్లే రోడ్డు
- గత జాతరలో గుడి చుట్టూ ప్రహరి నిర్మించి వదిలివేసి..
- ఈసారి అధికారులు అటువైపుగా చూడలేదు



8 పేజీలో...

మేడారం ప్రభాతవార్త:

కన్నెపెల్లి గుడి నుంచి సారలమ్మ వచ్చే రోడ్డు శిథిలావస్థకు చేరింది. కోట్లాది మంది భక్తులకు కొంగు బంగారుమైన సారలమ్మ కొలువుదీరిన కన్నెపెల్లి గ్రామంపై పట్టింపే లేకుండా పోయింది

# ఓటరు జాబితా రూపొందించేందుకు. స్పెషల్ డ్రైవ్



16లో...

పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ప్రభాతవార్త

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరింపుల కొరకు ఈ నెల 21,22 తేదీలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టామని, స్థానికంగా ఉన్న పోలింగ్ కేంద్రంలో బిఎల్‌ఓలకు సవరించిన ధరఖాస్తును అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు. ఆదివారం మండలంలోని బేతోల్, మల్యాల, చౌక్లతండా, కురవి,

# అంతా రామమయం

ఎం.అభిరామ్‌గౌడ్, వరంగల్

ఎక్కడ చూసినా రామస్మరణే వినిపిస్తుంది. మా ఇంటికి అయోధ్య అక్షింతలు వచ్చాయి.. దీంతో ఆ రాముడే మా ఇంటికి వచ్చి ఆశీస్సులు అందించినట్లు ఉంది. అక్షింతలు వేసుకుంటే శుభం కలుగుతుందని నమ్మకం.

మొదటి పేజి తరువాయి :

**పండుగా వాతవరణంలో.. : తిరుమలాచారి, కోదండ రామాలయం పూజారి**

అయోధ్య శ్రీరామమందరింలో బాలరాముడి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు పండుగా వాతవరణంలో జరుగుతున్నాయి. ఇప్పటికే శ్రీరాముడు అక్షింతల పంపిణీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రతి హిందువు గడపకు వెళ్లి శ్రీరాముడి ఫొటో, కరపత్రం అందజేశాం. శ్రీరాముడికి సేవ చేయడం అంటే పెద్ద పుణ్య కార్యం. జీవితంలో ఇలాంటి అవకాశం రాదు.

**శ్రీరాముడే మా ఇంటికి వచ్చినట్లు ఉంది.. :**



## ఓరుగల్లు కాకతీయ టెక్స్‌టైల్ పరిశ్రమలో 'మెగాకుంబకోణం'..?

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ, వరంగల్(వార్త నిఘాటీమ్):

మొదటి పేజి తరువాయి :

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన చారిత్రా త్మకమైన ఓరుగల్లు జిల్లాలోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని ఓరుగల్లు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పరిశ్రమను నెలకొల్పిన విషయం విధీతమే. కాగా గత రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలు భూముల సేకరణలో గోల్‌మాల్ జరిగిందనే విమర్శలు నాడు ప్రజల నుండి వెల్లువడ్డాయి. సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని శాయంపేట, కుంటపల్లి, చింతలపల్లి, కాట్రపల్లి సంగెం తదితర గ్రామాల రైతుల నుండి ప్రభుత్వం సుమారు 1300 ఎకరాల భూమిని మెగా పరిశ్రమలను నెలకొల్పడానికి దశల వారిగా నాటి పరకాల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు, సేకరించడం జరిగింది. కాగా 1300 ఎకరాల భూమిలో వంద ఎకరాలకు పైగా అసైన్డ్ ప్రభుత్వ భూము లు ఉన్నాయి. కాగా దీనిని అదునుగా భావిం చిన గులాభినేతలు అధికారుల అండ దండలతో బినామీ పేర్లపై అసైన్డ్ భూములకు, తెలంగాణ రైతు పట్టాపాసుపుస్తకాలను జారీ చేసి ఎకరానికి 7.50లక్షల రూపాయల నష్టపరిహారం చొప్పున ప్రభుత్వం చెల్లించగా అందులో సగం, అసైన్డ్ ల్యాండ్ యజమానులకు, మిగతా సగం డబ్బులు ఎమ్మెల్యే అనుచరులు కాజేశారన్న ఆరోపణలు ఉన్నాయి. కాగా మిగతా 1200 ఎకరాల భూములను ప్రస్తుతం మార్కెట్‌లో ధర 30 లక్షల నుండి 50లక్షలకు పలుకుతుండగా కేవలం ఒక ఎకరాకు పదిలక్షల రూపాయల నష్టపరిహారం మాత్రమే గత ప్రభుత్వం చెల్లించి అన్నదాతలకు తీవ్ర అన్యాయం చేసింది. భూములు ఇవ్వమని తిరగబడిన రైతులను పలు ఇక్కట్లకు గురి చేస్తూ ఇంటి స్థలం కేటాయిస్తామని డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని రైతు కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని అన్నదాతలకు ఆశ పెట్టి భూములను భలవంతంగా లాక్కోగా కొంత మంది రైతులు కోర్టుకు సైతం వెళ్లారు. కాగా బిఆర్ఎస్ పెద్దల అనుచరులు భూములు ఇవ్వని రైతులను సామ, బేద, దండోపాయాలను ఉపయోగించి ఎట్టకేలకు భూమి సేకరణ పూర్తి చేశారు. కాగా రైతుల నుండి పదిలక్షల రూపాయలకే సేకరించిన భూములను వివిధ పరిశ్రమలను నెలకొల్పడానికి వచ్చిన పారిశ్రామిక వేత్తల నుండి అదనంగా



కమీషన్లు భారీగా వసుళు చూసి మంత్రులతో సహా స్థానిక ఎమ్మెల్యేలు లబ్ధిపొందారన్న విమర్శలు వెలువడ్డాయి. కాగా ఇప్పటికి కాట్రపల్లి, కుంటపల్లి, శాయంపేట, చింతలపల్లి రైతులు కొందరు పరిహారం అందక కోర్టును ఆశ్రయించి పరిహారం కోసం కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. అందులో కొన్ని పరిశ్రమలు నెలకొల్పగా అట్టి పరిశ్రమలలో ఉద్యోగాలు పెట్టిస్తామని ఆశ చూపిన టిఆర్ఎస్ నేతలు వారి అనుచరుల ద్వారా అసలు రైతు కుటుంటాలకు ఉద్యోగాలు కల్పించకా తమకు అనుకూలమైన పార్టీ వ్యక్తులనే కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పించుకున్నట్లు అప్పట్లో వార్తలు వెలువడ్డాయి.

**భూముల గోల్‌మాల్‌లో కీ రోల్‌గా నాటి వరంగల్ ఆర్డీవో....?**

భూ సేకరణల సమయంలో వరంగల్ ఆర్డీవోగా ఉన్న ఓ అధికారి భూముల గోల్‌మాల్ అసైన్డ్ భూములకు పట్టాలు జారి చేయడంలో కీ రోల్ పాత్ర పోశించారని రైతులు నాడు తీవ్ర ఆరోపణలు చేశారు. అసైన్డ్ ప్రభుత్వ చెరువుశిఖం భూములకు సైతం అసలు లబ్ధిదారులకు నష్ట పరిహారం చెల్లించకుండా సగం మాత్రమే చెల్లించి మిగతా సగం నాయకులు, అధికారులు పంచుకున్నట్లుగా సంగెం, గీసుగొండ మండలాల్లో నాడు తీవ్ర చర్చ జరిగిన విషయం విధీతమే. ఈ భారీ మెగా కుంబకోణానికి సహకరించిన నాటి రెవిన్యూ అధికారికి పైకంతో పాటు ప్రమోషన్ కూడా గత ప్రభుత్వంలో గిఫ్టుగా పొందాడని రెవిన్యూశాఖలోనే గుసగుసలు వినపడుతున్నాయి. కాగా ప్రభుత్వంలో పైకి సిన్సియర్ అధికారిగా చలామణి అవుతూ లోన మాత్రం అన్ని అవినీతి మహిమల మరకలేననే ఆరోపణలు ఉన్నాయి. కాగా అట్టి అధికారి ఇతర జిల్లాల్లో సైతం పక్క రాష్ట్రంలో సైతం బినామీల పేర్లపై రియల్ ఎస్టేట్ సైతం నడుపుతున్నట్లు రెవిన్యూ శాఖలోనే క్రింది స్థాయి అధికారులు చర్చించుకోవడం విశేషం.

**పూర్తి స్థాయి నష్టపరిహారాన్ని చెల్లించండి....**

కాగా గత నాలుగు ఐదు సంవత్సరాలుగా పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించకపోవడంతో కలెక్టర్ కార్యాలయాల చుట్టు ఆర్డీవో కార్యాలయాల చుట్ట తిరుగుతున్నామని ఇప్పుడున్న ప్రభుత్వం స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి చొరవ చూపి సీఎం దృష్టికి తీసుకెళ్లి పూర్తి పరిహారాన్ని అందేలా చూడాలని సంగెం మండలంలోని, కుంటపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలోని కోరుతున్నారు.

**మట్టిమాఫియా... ఇంటర్నల్ రోడ్ల నిర్మాణంలో సైతం గోల్‌మాల్...?**

కాగా టెక్స్‌టైల్ పార్కులలో పరిశ్రమలు నెలకొల్పడానికి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కాంట్రాక్టు పనులు బిఆర్ఎస్ నేతలే బినామీలతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందుకోసం సంగెం, గీసుగొండ పరిధిలోని ఎస్సారెస్పీ కెనాల్‌కు సంబంధించిన మట్టిని గులాభి నేతల ట్రాలీలతో రాత్రిబవళ్లు మట్టిని కాజేశారని అందులో రెవిన్యూ అధికారులు సహకరించారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎస్సారెస్పీ కెనాల్ మట్టిని కాజేయడమే కాకుండా గిరిజనుల పేరుపై ఉన్న అసైన్డ్ భూముల్లో ప్రభుత్వ గుట్టలల్లో వారికి తులమఫలమో ఆశచూపి రెవిన్యూ, ప్రభుత్వ అనుమతులు లేకున్నా మట్టిని తవ్వుతూ రాత్రిబవళ్లు లోతైన గొంతలు తీస్తూ మట్టిని కాజేశారు. ఈ మట్టి మాఫియా గులాభి నేతలే కావడం విశేషం. మట్టిని తోలుకున్నందుకు రైతులకు ఒక ట్రిప్పుకు వెయ్యి రూపాయలు ఇస్తూ వారు మాత్రం ఐదు వేల నుండి ఆరువేల వరకు కాంట్రాక్టర్ల నుండి లబ్ధి పొందాలన్న విమర్శలు ఉన్నప్పటికి




అధికారుల చేతివాటంతో మట్టిమాఫియాతో చేతులు కలిపారని ఆయా గ్రామాల ప్రజలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా మట్టిమాఫియాను నివారించడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి.

**కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి....**

కాగా భూముల గోల్‌మాల్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని అందుకు సహకరించిన అధికారులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

## సాగర్ కోదండ రామాలయంలో ప్రారంభమైన రామనామ సంకీర్తన

నాగార్జునసాగర్, జనవరి 21, ప్రభాతవార్త:

రామనామ సంకీర్తనను ఆదివారం కోదండ రామాలయంలో ఆలయ అర్చకులు వెంకటశివకుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. రామభక్త దండుతో ఆలయం మొత్తం జై శ్రీరామ్, జయరామ జయ జయ కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, నాట్కో శ్రీను, నరసింహ రావు, హెడ్‌మాస్టర్ రాములు,గంజి శ్రీను, కేదారి నాగరాజు, ఎర్రబోయిన రాజు, చేతన్, వివేక్ వర్ధన్, అనిల్, గోపి, నాగరాజు, మల్లికార్జునరావు, వర్మ తదితర భక్త బృందం పాల్గొన్నారు.

## రామాయణ ప్రవచన మహాయజ్ఞ కార్యక్రమం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 21:



అయోధ్యలో శ్రీరాముని విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా హాలియాలోని రాజయోగ భగవద్గీత భక్త బృందం అధ్వర్యంలో అదివారం రామాయణ ప్రవచణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరాముడు 14 సంవత్స రాల పాటు అరణ్యావాసం జరిపిన నేపధ్యంలో హాలియా పట్టణంలోని ప్రముఖ యోగా గురువు రాజుజీ అధ్వర్యంలో 14 రోజుల పాటు రామాయణం ప్రవచణ మహాయజ్ఞలో భాగంగా రామనామంతో కూడిన నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాహాటం లక్ష్మి, కొత్తూరి పద్మ, కాకుమాను పద్మ, కర్ణ తిరుపతమ్మ, అనందం పద్మ, చందా లక్ష్మమ్మ, భాగ్యలక్ష్మి, నాగేశ్వర్‌రావు, పూర్ణ చందర్‌రావు, ప్రశాంత్, కొత్తూరు చినరామయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బెడుదూరి వెంకట్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

హాలియా, ప్రభాతవార్త. జనవరి 21:



అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ బెడుదూరి వెంకట్‌రెడ్డి సతీమణి నాగలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో అదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట సర్పంచ్ కుందారపు సైదులు, గ్రామ అధ్యక్షుడు బొమ్మ సైదులు, అవుల వెంకటయ్య, అవుల సైదులు, మైనార్టీ నాయకుడు జానీ, అవుల శ్రీను, కుందారపు యాదయ్య, తవిటి సైదులు, తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో గ్రామాల్లో బెల్టు షాపులను ఏర్పాటు చేసి మద్యంను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ హెచ్చరించారు. చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య ఆదేశాల మేరకు గ్రామాల్లో మద్యం విక్రయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవ్వరైనా అక్రమంగా మద్యం బెల్టు షాపులను నిర్వహించడం చట్టరిత్య నేరమన్నారు. బెల్టు షాపులు నిర్వహించే నిర్వాహకులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారికి ఆదివారం అవగాహన కల్పించారు. గతంలో మద్యం బెల్టు షాపులు నిర్వహించి కేసులు నమోదు కాబడి తహశీల్దార్ ముందు బైండోవర్ అయిన వారు ప్రస్తుతం బెల్టు షాపులు నిర్వహించి పట్టుబడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బెల్టు షాపులను నిర్వహించే వారి సమాచారంను వంద డయల్ చేసి తెలపాలని ఆయన కోరారు.



## ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య



రేగొండ, జనవరి 21, ప్రభాతవార్త

చదవడం, హాస్టల్‌కు వెళ్లడం ఇష్టంలేక మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ శిరీష-జనార్దన్‌ల కుమారుడు అభిలాష్(15) రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. ఈక్రమంలో సంక్రాంతి సెలవుల అనంతరం స్కూలుకు వెళ్లడం ఇష్టం లేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై రవికుమార్ తెలిపాడు. మృతుడు తల్లి శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య

రేగొండ, జనవరి 21, ప్రభాతవార్త

కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెద్దపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిట్యాల మండలకేంద్రానికి చెందిన బండి మురళి(28)కి రేగొండ మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన మౌనికతో ఐదు సంవత్సరాలకు వివాహమైంది. కాగా ఇటీవల మృతుడు మురళి మద్యానికి బానిస కావడంతో భార్య మౌనిక గొడవపడి పుట్టింటికి వచ్చింది. కాపురానికి భార్య రాకపోవడంతో మనస్థాపానికి గురై శనివారం సాయంత్రం రేగొండ మండలకేంద్రం సమీపంలో పురుగులమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన బాటసారులు పోలీసులకు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. మృతుని తల్లి బండి వనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తేజ విద్యార్థుల వినూత్న ప్రదర్శన

కోదాడ రూరల్, జనవరి 21 ప్రభాతవార్త

శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యలో రామ మందిరం నిర్మించి శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం జరగనున్న క్రమంలో ఆదివారం స్థానిక తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థులు వినూత్న రీతిలో జై శ్రీరామ్ ఆకారంలో కూర్చుని దేశ ప్రజలందరికీ శ్రీరామ మందిర ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటి రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ సోమానాయక్, పిఇటి గణేష్, ఉపాధ్యాయులు రాంమూర్తి, నవ్య, గోపి, రఘు, ఎస్ఎల్ఎన్ ఝాన్సీ, పాఠశాల సెక్రటరీ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడ రూరల్, జనవరి 21 ప్రభాతవార్త

స్థానిక కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1985-88 బ్యాచ్ బిఎస్సీ(ఎంపిసి, బిజెడ్‌సి) గ్రూప్‌ల విద్యార్థులు ఆదివారం కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. మూడున్నర దశాబ్దాల అనంతరం వివిధ రంగాల్లో స్థిరపడిన స్నేహితులు గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, భరతారావు, జోసెఫ్ కుట్టి, సత్యనారాయణ, శర్మ, విజయ కుమార్, పద్మావతి, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, పాండురంగారావు, నారాయణరెడ్డి, పూర్వ విద్యార్థులు ఎస్ఎస్‌రావు, రాజారాం, మారుతి, యాకూబ్‌అలీ, జానకి, కరుణ, రాజశ్రీ, శైలజ, రజని, నీరజ, కిరణ్మయి, కమలకుమారి, మేరీ, ఇందిర, భారతి, అరుణ, జి.వి శ్రీనివాసరెడ్డి, మోహనరావు, గోపిరెడ్డి, నారపరెడ్డి, వేదాద్రి, వెంకటేశ్వర్‌రావు, రాజు, కృష్ణయ్య, రామకృష్ణ, పాండరయ్య, శ్రీనివాస్, శ్రీనాథ్, ప్రభాకర్, బాబురావు, కుటుంబరావు, వెంకటనర్సయ్య, పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

మర్రిగూడ, జనవరి 21 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గంలోని భారీ నీటి పారుదల ప్రాజెక్టులైన మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం(చర్లగూడెం), నాంపల్లి మండలంలోని కిష్టరాంపల్లి(లక్ష్మణాపురం) ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసి మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని తన నివాస గృహంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. చర్లగూడెం, కిష్టరాంపల్లి ప్రాజెక్టు పనులు ఎలా సాగుతున్నాయి? ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు సరైన పరిహారం అందిందా, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలతో పాటు ఇంకా ఏమైనా పెండింగ్ ఉన్నదా అనే విషయాలపై సమీక్షా సమావేశంలో సమగ్రంగా చర్చించారు.

## ఇంటింటికి అక్షింతల పంపిణీ

నడిగూడెం, జనవరి 21 ప్రభాతవార్త



నేడు అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బృందావనపురం గ్రామంలో ఆదివారం ఇంటింటికి అక్షింతలను రామ భక్తులు పంపిణీ చేశారు. నేడు శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి తదితర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అక్షింతలు తీసుకొని వారికి పంపిణీ చేశారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించి అక్షింతల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు పాల్గొన్నారు.

## 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 21 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ, బిసి, సాధారణ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తుల గడువు ఈ నెల 23 వరకు పొడిగించినందున ధరఖాస్తులు చేసుకోవాలని నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 20 తుది గడువు కావడంతో మరో మూడు రోజులు గడువు పొడిగించారన్నారు. ఈ అవకాశాన్ని ధరఖాస్తులు చేసుకోని వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు రూ. 100 ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందన్నారు.

## నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు

నడిగూడెం, జనవరి 21 ప్రభాతవార్త

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు మండలంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. శ్రీ కోదండరామస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ షిర్డిసాయిబాబా తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. హిందువుల ఆరాధ్య దైవం ఆదర్శ రాముని అండదండలు, అనుగ్రహం పొందేందుకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. ఈ మేరకు అయోధ్య నుండి వచ్చిన అక్షింతలన్నీ ఇంటింటికి పంపిణీ చేశారు. సదరు అక్షింతలను ఇళ్లల్లోని దేవుడి గుళ్లలో ఏర్పాటు చేసి నిత్యం పూజలు చేస్తున్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సదరు అక్షింతలను శిరస్సుపై వేసుకుని శ్రీరాముడి అనుగ్రహం పొందనున్నారు. ఆలయాల్లో కూడా హరే రామనామ సంకీర్తనను 108 సార్లు ఆలపించనున్నారు. ఇళ్లల్లో ప్రాణ ప్రతిష్ఠ అనంతరం రాత్రి వేళ ఐదు దీపాలను వెలిగించేందుకు సిద్ధమవుతున్నారు. కొన్నేళ్ల తరువాత అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టేందుకు ఆలయాల కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఈ నెల 24న స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

మర్రిగూడ, జనవరి 21 ప్రభాతవార్త

ఈ నెల 24న మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సహస్ర వేదిక్ సేవా సమితి కోఆర్డినేటర్ అరుణ్‌సాగర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ, స్వచ్ఛంధ, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## రామభక్తిని చాటిన గీతాంజలి విద్యార్థులు



నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జనవరి 22న అయోధ్యలో జరగబోయే శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ రామభక్తిని చాటుకున్నారని ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జనవరి 22న జరగబోయే బాలరాముడి ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమంకు సంఘీభావంగా విద్యార్థులందరూ శ్రీరామ్ ఆకారంలో కూర్చుని జైశ్రీరామ్, జైశ్రీరామ్ అంటూ నినాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువ జ్యోతియూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని యువజ్యోతి యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు చేరిపల్లి రాజు, యూత్ అధ్యక్షులుగా గద్దల ప్రశాంత్, ఉపాధ్యక్షులు మాదాసి దేవేందర్, కార్యదర్శి వేల్పుల శ్రీకాంత్, సలహాదారులు జన్ను రమేష్, ప్రధాన కార్యదర్శి మాదాసి రమేష్, ముఖ్య సలహాదారులుగా గుర్రం స్వామి, ప్రచార కార్యదర్శి ఎండీ. ఫిరోజ్‌లను ఎన్నుకున్నారు.

## హరే రామనామ సంకీర్తనతో మారుమోగిన వాయిలసింగారం



అనంతగిరి, జనవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని వాయిలసింగారం రామాలయంలో హరే రామ నామ సంకీర్తనతో మారుమోగి గ్రామం మొత్తం రామమయంగా మారింది. సోమవారం అయోధ్యలో రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా గ్రామంలో 24 గంటల హరే రామ సంకీర్తన రామాలయంలో పూజారి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాములూరి పార్వతి, గద్దె సరళ, పగిడి రాణి, దాములూరి సత్యనారాయణ, పగిడి నాగయ్య, గద్దె శ్రీనివాసరావు, చుండూరు నారాయణ, పగిడి రామారావు, లక్ష్మణ్‌రావు, బుర్ర పెద్ద వెంకటేశ్వర్లు, పగిడి వెంకటేశ్వర్లు, ఉదయ, సూర్య, వంశీ, సంధ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

-పెట్టుబడులకు తెలంగాణ అనువైన రాష్ట్రం -ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తాం -జెడ్డాలో పలు సంస్థల ప్రతినిధులతో ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు వరుస భేటీలు -సౌదీ అరేబియా ప్రభుత్వ వర్గాలతోనూ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం -సానుకూలంగా స్పందించిన అనేక సంస్థలు



**కాటారం, జనవరి 21, ప్రభాతవార్త**

పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అనువైన రాష్ట్రమని, కావున తెలంగాణలో పెటుట్బడులు పెట్టడానికి ముందుకు రావాలని పలు బహుళజాతి కంపెనీలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు సాధనలో భాగంగా సౌదీ అరేబియాలె పర్యటిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం జెడ్డాలో పలు సంస్థ ప్రతినిధులతో రాత్రి వరకు వరుస సమావేశాల్లో పాల్గొన్నారు. సౌదీ యువరాజు ప్రత్యేక కార్యాలయపు జనరల్ డైరెక్టర్ మహమ్మద్ బిన్ అబ్దుల్లా అల్ రాయెస్‌తో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యి తెలంగాణ విధానాలు, ఐటీ పరిశ్రమకు సహకారం అందించడం వంటి అంశాలపై వివరించారు. సౌదీ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆరాంకో సంస్థ ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశాలపై చర్చలు జరిపారు. ఆసంస్థ పరిశ్రమలు ఏర్పాటు చేయదానినఇ అన్ని రకాల మద్ధతిస్తామని హామీ ఇచ్చారు. అరాంకో కంపెనీ రసాయనాలు, ఇంధన రంగాలకు సంబంధించి అంతర్జాతీయంగా దిగ్గజ సంస్థగా పేరుపొందింది. అలాగే ఆల్ షరీఫ్ గ్రూప్ హోల్డింగ్స్ సంస్థ సీఈఓ ఆల్ షరీఫ్ నవాబ్ బిన్ ఫైజ్ బిన్ అబ్దుల్ హకీమ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఇంజనీర్ సులైమన్‌కేతో సమావేశమై పెట్టుబడులపై మాట్లాడారు. ఈసంస్థ విద్యుత్తు, హాస్పెలాటిటీ, రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, ఆవిష్కరణ రంగంలో అగ్రగామిగా ఉంది. కాగా ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ సెడ్కో కేపిటల్స్ ప్రతినిధులతో, జెడ్డా ఛాంబర్స్‌తో ఆహార ఉత్పత్తుల దిగ్గజ సంస్థ అయిన సవోలా గ్రూప్ సిఈఓ వలీద్ ఫతానాతో, సౌదీ బ్రదర్స్ కమర్షియల్ కంపెనీ సీఈఓ, బోర్డ సభ్యులతో పెట్రోమిన్ కార్పోరేషన్ ప్రతినిధులతో, బటట్రజ్జ హోల్డింగ్ కంపెనీ ఛైర్మన్ మాజెన్ బెట్టర్జీతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికిగానూ ఉన్న అనువైన పరిస్థితుల గురించి మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు కల్పించే రాయితీలు, ప్రోత్సాహకాల వంటి విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో నిరంతర విద్యుత్తు సరఫరా, పుష్కలమైన నీటి లభ్యత, నాణ్యమైన మానవ వనరులు, మంచి మౌళిక సదుపాయాలు, మెరుగైన కనెక్టివిటీ ఉన్నాయని మంత్రి చెప్పారు. కాగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ఆసక్తి కనబర్చాయి. అనేక సంస్థలు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు.

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

-కాంగ్రెస్ పార్టీ నాయకులు

తంగేళ్ళపల్లి రమేష్

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కొమ్మిడి కాంతమ్మ(80) కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగేళ్ళపల్లి రమేష్ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి, 50 కిలోల బియ్యంతో పాటు రూ.5వేల ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ కిషన్, బక్క రవి, గ్రామ వార్డు మెంబర్ గోడిశాల వినయ్ గౌడ్, చల్లా మల్లికార్జున్, సోషల్ మీడియా



అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్, గోడిశాల ప్రదీప్ గౌడ్, కడారి అనిల్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



**మునగాల, జనవరి 21 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడిన సంఘటన మండల పరిధిలోని తాడ్వాయి స్టేజి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన మచ్చ శంకర్, మచ్చ పాండులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ఎదురుగా వచ్చిన మరొక ద్విచక్రవాహనం పరస్పరం ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన శంకర్, పాండులను సూర్యాపేట ఏరియా వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

## ఓటర్ నమోదు శిబిరం

**మునగాల, జనవరి 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఓటర్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారి నుండి ఫారం - 6 ద్వారా ఓటర్ నమోదు ధరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



## రంజిత్ కుమార్‌కు ప్రతాపరుద్ర ఫౌండేషన్ సన్మానం

-ఫౌండేషన్‌కు రూ.10వేల విరాళం అందజేసిన రంజిత్ కుమార్



**కాటారం, జనవరి 21, ప్రభాతవార్త**

మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన చెవుల దేవేందర్-దేవక్క దంపతుల కుమారుడు చెవుల రంజిత్ కుమార్ సిఏలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజిత్ కుమార్‌ను శాలువాతో సన్మానించి షీల్డ్‌ను అందజేసినట్లు ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షులు మెండ మల్లయ్య తెలిపారు. అనాథల సేవలో నేను సైతం నావంతుగా అంటూ రూ.10వేల రూపాయల విరాళాన్ని రంజిత్ కుమార్ అందజేశారు. ఈసందర్భంగా ప్రతాపరుద్ర వేల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు రంజిత్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చెవుల దేవేందర్, ముక్కెర తిరుపతి, ముఖ్య సలహాదారులు వేముల సమ్మయ్యలు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మహముత్తారం, జనవరి 21, ప్రభాతవార్త**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహముత్తారం మండలం నిమ్మగూడెం ఉప సర్పంచ్ తండ్రి జనగాం సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా చిత్రపటానికి పూల మాలవేసి, ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ పరామర్శలో సర్పంచ్ కండెల ప్రమీల, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బౌతు రాజేందర్, నాయకులు జాడి సదవలి, గరవేణి రాజయ్య, దూలం రమేష్, చీడం వెంకటేష్, జడల కుమారస్వామి, ఇస్లావత్ రఘురాం, పులియాల ప్రకాష్, జాడి విజయ్, బౌతు శంకర్ తదితరులు ఉన్నారు.

# హన్మకొండ వార్త

## ఆరెలను ఓబిసిలో చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:
ఆరెలను ఓబీసీలో చేర్చడం కోసం ఆరె కులస్తులు, సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హనుమకొండలోని ఆరె సంక్షేమ సంఘం భవనంలో ఆర్య సంక్షేమం సంఘం రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిండం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి రాష్ట్ర కమిటీ నాయకులు రాష్ట్ర కమిటీ బలోపేతం, హైదరాబాద్‌లోని ఆరె సంక్షేమ సంఘం భవన నిర్మాణం, ఓబీసీ సర్టిఫికేట్ కోసం తక్షణం చేయవలసినటువంటి పనులను చర్చించారు. గ్రామ, మండల జిల్లా రాష్ట్ర స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పునర్ నిర్మించాలని అన్నారు. సంఘం కోసం అహర్నిశలు పాటుపేలా అందరు కృషి చేయాల్నారు. ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జిలను వేసి సంఘాన్ని ప్రతిష్టపరచాల న్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరె కులస్తులు ఎదుర్కొంటున్న ఓబీసీ సమస్యను సాధించుకోవడంలో భాగంగా బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి రవీంద్రభారతిలో 5000 మందితో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో ముఖ్య భూమిక పోషిస్తున్న బిజెపి నాయకులను సమావేశానికి ఆహ్వానించి ప్రభుత్వం ఒత్తిడి తేవాలని నిర్ణయించడమైనదని, ఇందుకుగాను తెలంగాణ జిల్లాలోని ప్రతి గ్రామంలో నుండి ఆరె కులస్తులు సొంత ఖర్చులతో తేది నిర్ణయించిన తర్వాత రవీంద్రభారతికి తరలిరావాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చారు. ఈ సమావేశాన్ని



విజయవంతం చేయడం కోసం వివిధ జిల్లాలకు ఇంచార్జిలను నియమించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంఘం ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ దిగంబరరావు, రైతుసంఘం అధ్యక్షుడు మోర్తాల చందర్‌రావు, ఉద్యమకమిటీ చైర్మన్ సోమిడి అంజన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగుర్ల శంకర్‌రావు, వలిగె సాంబరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలేరావు మనోహర్‌రావు, ఆరె విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి, వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## 27న ఉద్యమకారుల సమాలోచన సభను విజయవంతం చేయండి




ప్రభాతవార్త- బాలసముద్రం
హన్మకొండ ములుగు క్రాస్‌రోడు సర్కిల్ సమీపంలో గల ముస్లిం కమ్యూనిటీ హాల్లో హన్మకొండ పట్టణ జేఏసీ కన్వీనర్ జీకే.స్వామి ఆధ్వర్యంలో రౌండ్ టౌబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు-ప్రభుత్వ వైఖరి అనే సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అనీక్ సిద్దీఖీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోలీస్ కేసులు కాని ఉద్యమకారులకు అప్పటి పోలీస్ నిఘా వర్గాల రికార్డులను ఆధారంగా చేసుకొని వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులను ఇచ్చి, సంక్షేమ పథకాలను ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రముఖ కళాకారుడు బుల్లెట్ వెంకన్న మాట్లాడుతూ ఉద్యమంలో ఆట-పాట-ధూమ్-ధాంలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసిన కళాకారులకు గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం గుర్తించి తగు న్యాయం చేయాలని అన్నారు. ఉద్యమకారుల సమాలోచన సమావేశంకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. సోమ రామ్మూర్తి, నలిగంటి చంద్రమౌళి, కేడల ప్రసాద్, రహీమున్నీసాబేగం, గడ్డం శరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన నాయిని



ప్రభాతవార్త- బాలసముద్రం:
కాజిపేట ఫాతిమానగర్‌లో ఫాతిమా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. కాజిపేట ఫాతిమానగర్‌లో ఫాతిమా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్దన్నపేట శాసన సభ్యులు నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం ఎమ్మెల్యేకి బోకే, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, హాస్పిటల్ యాజమాన్యం సిబ్బందితో పాటు కట్ల మనోజ్‌రెడ్డి, పింగిలి వెంకట్‌రెడ్డి, తక్కళ్లపెల్లి సాగరికరావు, గొట్టిముక్కల రమాకాంత్‌రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భక్తమార్కెండేయ పద్మశాలి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




ప్రభాతవార్త- సుబేదారి:
భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదివారం పాల్గొని వారి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో క్యాలెండర్‌ను నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు మార్కండేయ మందిర నిర్మాణ స్థలం కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించి మందిర నిర్మాణానికి త్వరలోనే స్థలం కేటాయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రమేష్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తౌటమ్ రవీందర్, నల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలక్షన్స్

ప్రభాతవార్త- సుబేదారి:
ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళలు, పురుషుల ఖోఖో ఎంపికలు ఆదివారం రోజున స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం 9గంటలకు జరుపబడును. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఉదయం 9గంటల లోపు హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో హాజరుకావాలని. ఒక అసోసియేషన్ సెక్రటరీ తోట శ్యామ్ తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు భువనగిరిలో జరుగుతు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీలలో పాల్గొంటారు.

## గట్టకిందపల్లి గుట్టలపై దొల్మెన్ సమాదాలు



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, గట్టుకిందపల్లి గ్రామం శివారులో ఉన్న తాడిచెట్ల గుట్టపై దోల్మెన్ సమాదులు వెలుగుచూశాయి. క్షేత్ర పర్యటనలో ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు ఏకోట్రావెలర్ ప్రతాప్‌తన అన్వేషణలో గట్టుకిందపల్లి గుట్టలో రెండు గుట్టలపై ఒక్కొక్కటి చొప్పున రెండు డోల్మెన్ సమాధులు, గుట్ట దిగువన రాక్షణ గూళ్లను గుర్తించారు. హనుమకొండ జిల్లా పురావస్తు చరిత్ర వ్యాసకర్త పరిశోధకుడు రెడ్డి రత్నాయక్‌రెడ్డి ఈ సమాధులు మూడు వేల ఏళ్ల కిందటివని తెలియజేశారు. బృహత్ శిలా యుగంకు చెందిన ఆదిమ మానవులు మరణించిన వారికి గుర్తుగా ఇలాంటి నిర్మాణాలు చేస్తారు. ముందుగా గుట్టపై భాగాన్ని పలకలుగా తొలిచారు. కింద చిన్న చిన్న రాళ్లను పెట్టిపై భాగాన పెద్ద రాతి పలకను అమర్చారు. ఎత్తు తక్కువగా ఉండడం ఆసక్తిని కలుగజేస్తుంది. వీటిని స్మారక సమాధులుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి మూడు గుట్టలపై ఉన్న గుహలు, నీటి వనరులు, చుట్టు ఉన్న అడవీ కారణంగా ఆదిమానవులు నివాస ప్రాంతంగా ఉందని, పూర్తి స్థాయిలో మరోసారి గుట్టలను సందర్శిస్తామని పరిశోధకులు తెలిపారు. పురావస్తు చరిత్రక ఆధారాలను గ్రామస్తులు పరిరక్షించుకోవాలని పరిశోధకులు తెలియజేశారు.

## సమ్మక్క సారలమ్మ జాతర దృష్ట్యా రాజన్న ఆలయ అధికారుల నిర్ణయం

### -వచ్చే ఐదు ఆదివారాలు రాత్రి భక్తులకు నిరంతరం దర్శనం

ప్రభాతవార్త- బాలసముద్రం:
ఫిబ్రవరి నెలలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఈ నెల 21 అలాగే 28 తేది ఫిబ్రవరి 4వ తేది, 11వ తేది, 18వ తేది, ఆదివారాల్లో రాత్రి నుంచి తెల్లవారు ఆలయం తెరిచి భక్తులు నిరంతరాయముగా కోడె మొక్కుబడి దర్శనము చెసుకొనుటకు అవకాశము కల్పించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## కల్లెడలో స్వచ్ఛ తీర్థ కార్యక్రమం



పర్వతగిరి, జనవరి 21, ప్రభాతవార్త
అయోధ్య శ్రీరామ మందిర ప్రాణప్రతిష్టాపన సందర్భంగా దేవాలయాలను శుద్ధి నిర్వహించాలని భారత ప్రధాని మోదీజీ పిలుపుమేరకు పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఆదివారం వివిధ దేవాలయాలను పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శ్రీరాముని నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించాలని, రామున్ని మన ప్రభువుగా భావించి రామభక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదురుకోళ్ల ప్రసాద్, పెండ్యాల వంశీకృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ హక్కులు కాలరాస్తే ఊరుకోం



**జాకారం సర్పంచ్ దాసరి రమేష్**

**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదని జాకారం సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. జాకారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ జాకారం గ్రామపంచాయతీ పరిధిలోని గట్టమ్మ దేవాలయం టెండర్స్ గురించి సంబంధిత అధికారులైన ఆర్డీవో, ఎంఆర్వో, డీఎల్పిఒ, ఎంపీడీఓ, ఎంపీఓ, పోలీస్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు, జాకారం గ్రామపంచాయతీ పాలకవర్గం, జాకారం తెనుగు పూజారులు, నాయకపోడు పూజారుల సమక్షంలో చర్చలు జరిగి తీర్మాణం చేసి అధికారుల ఆదేశాల మేరకు టెండరు ప్రకటన ఇవ్వగా అధికారులను గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని వ్యతిరేకిస్తూ ములుగు నాయకపోడులు పత్రికా ప్రకటనలు ఇవ్వడం దారుణమని అన్నారు. గత నెలరోజులుగా లక్షలాది భక్తులు కోరిన కోర్కెలు నెరవేరాలని గట్టమ్మ తల్లికి కానుకల రూపంలో బంగారు, వెండి, విదేశీ కరెన్సీ, స్వదేశీ నగదు డబ్బులు వేస్తే ప్రభుత్వానికి ఎలాంటి లెక్కలు చెప్పకుండా దోచుకోవడమే కాకుండా కొబ్బరి కాయలు, బెల్లం చట్టవిరుద్ధంగా అమ్ముకొనుటకు అలవాటు పడి సంవత్సరంలో 23 నెలలు కూడా వారేదోచుకుంటూ ఒక్క నెల టెండర్ పెడితే ఓర్వలేకపోతున్నారంటే అది ఎంత వరకు సమంజసమని ఆయన తెలిపారు. నాయకపోడు సంఘం ములుగు వారు కావాలని గ్రామపంచాయతీ పాలకవర్గంపై, డివిజనల్ పంచాయతీ అధికారిణి టార్గెట్ చేస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. గతంలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ముందు చట్ట విరుద్ధంగా ధర్నాలు చేశారని, ఇది సరికాదని తెలిపారు.

# ములుగు వార్త

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

**పట్టభద్రుల ములుగు జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి**



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోవడానికి డిగ్రీ ఆపై చదివిన వ్యక్తులు ఓటు నమోదు చేసుకోవాలని పట్టభద్రుల ములుగు జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల నాయకులు కుమార్ పాడియా, రేలా విజయ్, బుర్రి దేవెందర్, పోరిక కిశోర్, రాంచరణ్, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బడే నాగజ్యోతి



**తాడ్వాయి ప్రభాతవార్త:** తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఊకె వీరస్వామి(50) సంవత్సరాలు గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఊకే బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బేడ నాగజ్యోతి రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఓకే మౌనిక, మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు, చెన్నూరి కన్నయ్య, చేల సారయ్య, ఒకే నాగేశ్వరరావు, ఊకే సమ్మక్క, చెన్నూరు వెంకన్న, చెన్నూరి నర్సయ్య, దూలం చంద్రయ్య, ఊకే జగన్, కోరం రాంబాబు, ఉకే రమేష్, రషీద్, పాయం నారాయణ, సాగర్, జన్న ప్రశాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగులో దుకాణాలలో తూనికల కొలతల అధికారులు ఆకస్మిక తనిఖీలు

**తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు**

**జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఇ.శ్రీలత**




**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో సంత జరుగుతున్న సమయంలో కూరగాయల దుకాణాలు, మాంస విక్రయ దుకాణాలు, చేపల విక్రయ దుకాణాలను, కిరాణా షాపులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఇ. శ్రీలత ఆధ్వర్యంలో ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇనుప పౌన్ తూకం బాట్లను వాడాలని, త్రాసులను చెక్ చేయించుకొని ముద్రలు వేసిన కాంటాలను, బరువులను మాత్రమే వాడాలని వ్యాపారులను హెచ్చరించారు. చేపల విక్రయ దుకాణా లలో తనిఖీలు చేయగా, తక్కువ తూకం ఉన్న తూకం రాళ్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. కొనుగోలుదారులు సరియైన ధర చెల్లిస్తున్న సందర్భంలో సమానమైన విలువ తూకం వేయాలని, వ్యాపారులను హెచ్చరించారు. ఎలాక్ట్రానిక్ కాంటాలను, బరువులను తప్పని సరిగా రెన్యువల్ చేయించుకొని ముద్రలు వేయించుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల నిర్వహణలో తూనికలు కొలతలు శాఖ టెక్నికల్ అసిస్టెంట్ ఎం.ఎ హాఫీజ్, ఇతర సిబ్బంది తో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య, కోశాధికారి సంగ రంజిత్ సభ్యులు వినియోగదారులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ త్రివిక్రం శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి**

**కెజికెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవి గౌడ్**




**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** గుంటూరు కారం సినిమాలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు దోపిడి, పీడనకు వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపిన మార్క్స్, లెనిన్ పేర్లను విలన్ పాత్రల్ల చిత్రీకరించిన డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్స్, లెనిన్‌లు నిరంకుశ పెట్టుబడి దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవకారులని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తులను విలన్‌లుగా చిత్రీకరించడం డైరెక్టర్‌కు తగదని, సెన్సార్ బోర్డు స్పందించి వెంటనే సినిమా లోని విలన్స్ పేర్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి తేజ, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన

**మంత్రి డా. సీతక్క తనయుడు సూర్య**



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను మంత్రి సీతక్క కుమారుడు సూర్య ప్రారంభించారు. ములుగు, దేవగిరిపట్నం మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ను కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని, క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని తెలిపారు. ఇరు జట్లు పోటీ పడగా దేవగిరిపట్నం జట్టు 12 ఓవర్లలో 69 పరుగులు సాధించగా రెండవ బ్యాటింగ్ చేపట్టిన ములుగు జట్టు 46 పరుగులకు ఆలౌట్ కాగా దేవగిరిపట్నం జట్టు విజయం సాధించింది. ఈ పోటీలకు గాను ఈ నెల 25 వ తేదీన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేయనున్నట్లు నిర్వహకులు ఆదర్శ యూత్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, బీసీ సెల్ కోశాధికారి ఒడ రాజు, వర్కింగ్ యూత్ మండల అధ్యక్షులు బండి మధు, నియోజకవర్గ ఇంచార్జీ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ బోయిని రాజు, అఫ్రోజ్, ఆదర్శ యూత్ సభ్యులు ఉల్లెరావు సాయి, గుగ్గిళ్ల సుజన్, శ్రవణ్, అఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నగేష్‌కు దక్కిన అరుదైన గౌరవం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

ప్రముఖ పుడమి సాహితీ వేదిక 5వ వార్షికోత్సవం సందర్భంగా పలు రంగాలలో విశేష సేవలు అందించిన వారికి అవార్డులు అందించడం జరిగింది. అందులో భాగంగా ఆత్మకూరు గ్రామ అభివృద్ధిలో ప్రజా సేవకు అంకితమై తనదైన శైలిలో ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుని జిల్లా స్థాయి గ్రామ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును పొంది పలువురి అభినందనలు పొందిన సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌ని విశిష్ట అతిధులు ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీ పార్వతి, పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పుడమి సాహితీ వేదిక సేవా రంగంలో పుడమి రత్న పురస్కారంతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ.. మా సేవలను గుర్తించి సత్కరించిన పుడమి సాహితీ వేదికకు సహకరించిన గ్రామ ప్రజలకు, అఖిల పక్ష నాయకులకు, పాలకమండలి సభ్యులకు, సమస్త ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాకిటి రాం రెడ్డి,



మాజీ సర్పంచ్‌లు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, శ్రీ రామలింగేశ్వర నాట్య కళా మండలి సభ్యులు పైళ్ళ పద్మా రెడ్డి, దామోదర్ రెడ్డి, రాచమల్ల సత్తయ్య, మాద రవి, పోతగాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలి

### -ఎస్ఐ డి.నాగరాజు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

ఆత్మకూరు(ఎం) మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు పొన్నగాని రవీందర్ గౌడ్ జ్ఞాపకార్థం బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆర్థిక సహాయంతో పుల్లాయిగూడెం క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ అసిసోయేషన్ ఆధన్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలలో 44 టీంలు పాల్గొనడం జరిగింది. ఫైనల్ పోటీలలో మొదటి బహుమతి లేవన్ స్టార్ యూత్ కైవసం చేసుకున్నారు. ఇట్టి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్ఐ డి.నాగరాజు విచ్చేసి ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెసరు గిరిజ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల రమేష్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి జీడీమల్ల సుభాస్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, బీజేవైఎం జిల్లా అధికార



ప్రతినిధి మజ్జిగ నరేష్, బీజేపీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్ష కార్యదర్శులు పిక్క పరశురాములు, కందుల సంతోష్, బూత్ అధ్యక్షులు నర్రాముల రామలింగయ్య, ఆర్గనైజర్లు ఎస్.మహేష్, ఎన్.మహేష్, బి.మహేష్, బి.మహేష్, సూర్య, ఉదయ్, వేణు రెడ్డి, కళ్యాణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, ఎంపీపీలు చీర శ్రీశైలం, గందమల్ల అశోక్, భరత్ గౌడ్., తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిలో నైపుణ్యం గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



పోచంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 చేతివృత్తుల వారికి వారి వారి వృత్తిలో నైపుణ్యం గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని సంకల్పంతో పిఆర్ ఫౌండేషన్ చైర్మన్ పివి శ్యాంసుందర్ రావు సౌజన్యంతో ఈ ఉచిత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, సీనియర్ నాయకులు గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రచ్చ శేఖర్, వలందాస్ మహేందర్, కార్యదర్శి గోనుకొండ ప్రభాకర్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంగాపురం శ్రవణ్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మూట పురం రవి, భారత బాలరాజు, చిటుకుల అమ్మదాసు, ఇట్టమోని బాలయ్య, వర్గాల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత మృతి బాధాకరం

**చింతపల్లి ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం మోదుగుల మల్లేపల్లి గ్రామానికి చెందిన వైద్యుల వసంత(అంగన్వాడీ టీచర్) అకాల మరణం బాధాకరమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం ఎం.మల్లేపల్లి గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమాజంలోని ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉంటూ ఆకస్మిక మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ధైర్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని కుటుంబ సభ్యులకు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ కొండూరు భవని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం సంజీవ రెడ్డి, ఎరుకల వెంకటయ్య, రవీందర్ గౌడ్, గండు శ్రీనివాస్, మహ్మద్ నజీర్ షఫీ, పర్వతాలు, మహమ్మద్ అజార్, వహీద్, ఇమ్రాన్, అన్వర్, పాలకుర్ల రాజు గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గడ్డం వీరాస్వామి



**గుండాల ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గుండాల మండల పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరాస్వామి ఎన్నికైనందున బహుళ విద్యార్థి సంఘాల నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా సన్మానించినట్లు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, జిల్ల కమిటీకి కృతజ్ఞత తెలియజేశారు. నాపై ఉంచి నమ్మకాన్ని బాధ్యతగా స్వీకరించి ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించి బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్



**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

మండలంలోని ధర్మారం గ్రాన సర్పంచ్ శీలం జ్యోతి రాములు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం ఆయన స్వగృహం ధర్మారంలో సర్పంచ్ జ్యోతికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## చైతన్య యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

చైతన్య యువ సమైక్య నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గం ముఖ్యఅతిధులుగా మర్రి నర్సిరెడ్డి, ఏడవ వాడు కౌన్సిలర్ గుండు మధు, గౌతమ్ స్కూల్ కరెస్పాండెంట్ రావుల జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య యువజన సంఘం నూతన అధ్యక్షులుగా గుండు రాజు, ఉపాధ్యక్షులుగా దురాశల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వనం వెంకటేశం, సహాయ కార్యదర్శిగా చిలువేరు రాములు, కోశాధికారిగా గుర్రం నర్సింహులు నియమితులయ్యారు.



# సారలమ్మ గుడిని అభివృద్ధి లేకపోవడం నిర్లక్ష్యమే

**కన్నెపెల్లి గ్రామంపై సవతి తల్లి ప్రేమెందుకో...?**

**-శిధిలావస్థలో సారలమ్మ జాతర వెళ్లే రోడ్డు**

**-గత జాతరలో గుడి చుట్టూ ప్రహరి నిర్మించి వదిలివేసే**

**-ఈసారి అధికారులు అటువైపుగా చూడలేదు**





**మేడారం ప్రభాతవార్త:**

కన్నెపెల్లి గుడి నుంచి సారలమ్మ వచ్చే రోడ్డు శిధిలావస్థకు చేరింది. కోట్లాది మంది భక్తులకు కొంగు బంగారుమైన సారలమ్మ కొలువుదీరిన కన్నెపెల్లి గ్రామంపై పట్టింపే లేకుండా పోయింది అంటున్నారు. కన్నెపెల్లి గ్రామంలో ప్రధాన రోడ్డును మరమ్మత్తులు చేపట్టడం లేదు అంటున్నారు. మా జాతరలో సారలమ్మ దేవతను మేడారంలోని గద్దకు పూజరులు తరలిస్తారు. రోడ్డు అంత గుంతలు పడి అద్వనంగా మారింది అంటున్నారు. అధికారులు మాత్రం రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల నిర్లక్ష్యనికి నిదర్శనంగా ఉంది అంటున్నారు. పాలక పక్షం పట్టించుకోవడం లేదు. శతాబ్దాల కాలంగా రోడ్డు వదిలేసారని విమర్శలు వస్తున్నాయి.

**-సారలమ్మ గుడి ప్రహరి గోడ కలెర్‌లు వేయలేదు**

సారలమ్మ దేవత కొలువ దీరిన గుడి ప్రహారీ గోడను నిర్మించి కలర్లు వేయకుండా వదిలివేశారు. దేవదాయశాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదంటున్నారు. మా జాతర ఇంకా నెలరోజులే మిగిలింది. సారలమ్మ గుడి అభివృద్ధిని పట్టించుకోకుండా పోయరానే ఆరోపణలు వస్తున్నాయి. ఏది ఏమైన అప్పటికి ఏడాది కాలం పాటు గుడి విషయంపై చూడకుండా పోయిందని ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యానికి గురవుతుందని సారలమ్మ పూజరులు ఆరోపిస్తున్నారు. సమ్మక్క కొలువ దీరిన మేడారంలో అభివృద్ధి పనులకు కోట్ల నిధులను మంజూరు చేస్తున్నారు. అదే సమ్మక్క బిడ్డ సారలమ్మ కొలువు దీరిన కన్నెపెల్లి రోడ్డు పనులు లేవు. గుండు ముందుట రంగులు లేవు. లైట్లు లేవు. భక్తులు సందర్శిస్తే చీకట్లోనే మగ్గవలసి వస్తుంది.

**-శిధిలావస్థకు చేరిన కన్నెపెల్లిలో సారలమ్మ వచ్చే రోడ్డు**

కన్నెపెల్లిలోని సారలమ్మ గుడి నుంచి సారలమ్మ జాతరకు తీసుకువచ్చే రోడ్డు శిధిలావస్థకు చేరింది. దేవదాయ శాఖ అధికారులు పట్టింపు లేకుండా పోయారు. పంచాయతీదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటుంది. కానీ పంచాయతీదాయ శాఖ మంత్రి సీతక్క అయిన కనీసం కన్నెపెల్లిలో రోడ్డు పనులు, సారలమ్మ గుడిని పట్టించుకోవాల్సి ఉంది అంటున్నారు. సారలమ్మకు ఆడబిడ్డ వలె తమ ప్రభుత్వం అధికారంలోకి రావాలని సమ్మక్క సారలమ్మలకు మొక్కారు. కానీ ఈ మొక్కులలో వివక్షత చూపారు. సమ్మక్క కొలువు దీరిన మేడారంలో పనులు ఇచ్చారు. సారలమ్మ దేవతను కొలువు దీరిన కన్నెపెల్లిలో పనులు ఇవ్వకుండా మారిచిపోయారు. గ్రామస్తులు, పూజరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ప్రపంచ చరిత్రనే మార్చిన నవసమాజ నిర్మాత లెనిన్



**కురవి,జనవరి21,ప్రభాతవార్త**

ఒక మనిషిని మరోక మనిషి, ఒక జాతిని మరోక్క జాతి పీడించడానికి వీలులేని నవసమాజాన్ని నిర్మించిన చారిత్రక వైతాళికుడు లెనిన్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వి ఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటి కార్మిక, కర్షక రాజ్య నిర్మాణం చేసి నూతన జీవన విధానాన్ని ప్రజలకు అందిస్తూ మొదటి రోజునే భూమి శాసనాన్ని ఏర్పాటు చేసి దున్నేవారికి భూమిని పంచే కార్యక్రమాన్ని మొదలు పెట్టి విద్య, వైద్యం, ఆరోగ్యం ప్రధాన కర్తవ్యాలుగా ఎంచుకొని నవ సమాజాన్ని నెలకొల్పి ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిన లెనిన్ జీవితం సకల మానవాళికి మార్గదర్శకమన్నారు. అనేక దేశాలలో కమ్యూనిస్టు పరిపాలన రూపొం దేవిధంగా మార్గదర్శకం వహించిన మహానేత లెనిన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, కొనతం సత్యం, బొల్లం ఉప్పలయ్య, నిలుగొండ నాగేశ్వర్‌రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎస్. జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ డివిజన్ కమిటీ ఎన్నిక

**ఏటూర్‌నాగారం, జనవరి 01, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం, వెంకటాపురం డివిజన్ జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ 19వ టర్మ్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విలేరుల సమావేశంలో డిఆర్‌వో నరేంధర్ మాట్లాడుతూ అధ్యక్షుడుగా పి. నరేంధర్, సెక్రటరీ ఐ. రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ. రంజిత్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్. లలిత కుమారి, జాయింట్ సెక్రటరీ పి. శేషుకుమార్, కోశాధికారిగా ఎం. రూప్‌సింగ్‌లను ఆ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డిఆర్‌వో



నరేంధర్ తెలిపారు.

## టీఆర్ఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా కొక్కు తిరుపతి



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండలానికి చెందిన కొక్కు తిరుపతిని టీఆర్ఆర్ఎస్ తెలంగాణ రైతు రక్షణ సమితి మండల అధ్యక్షునిగా జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ చేతుల మీదుగా నియమక పత్రం అందజేయడం జరిగిందని తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర నాయకులు పాకాల శ్రీధర్ రావుకు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావుకు జిల్లా రైతు నాయకులు సురావు, బాపూరావు, అంబీర్ శ్రీనివాస్‌కి రుణపడి ఉటానని, వారి ఆదేశాలను అనుసరిస్తూ కుల సంఘం అభివృద్ధి కోసం పాటు పడతానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నాయకుడు వేల్పుల అయిలుమల్లు మరణం సీపీఐకి తీరని లోటు

**-నివాళులు అర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకట స్వామి**



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండలంలోని భావు పెట్ గ్రామానికి చెందిన మొదటి తరం సిపిఐ నాయకులు వేల్పుల అయిలుమల్లు(92) మరణం సీపీఐకి తీరని లోటని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయిలుమల్లు గత 40 సంవత్సరాల క్రితం బావుపేటలో సీపీఐ గ్రామ శాఖను ఏర్పాటు చేసి ప్రథమ గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారని, అయిలుమల్లు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేశాడని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సబ్బు సారయ్య, బందెల రామచంద్రం, వజ్రమ్మ, సీపీఐ హనుమకొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్రి శ్రీనివాస్, సీపీఐ నాయకులు చిరంజీవి, రజనీకాంత్ మొదలగు సీపీఐ పాల్గొన్నారు.

## ముప్పనపల్లి సహాయ నిధి టీం పదివేల ఆర్థిక సహాయం

**ప్రభాతవార్త కన్నాయిగూడెం:**

పెర్కపల్లి గ్రామంకు చెందిన చెంద్రగిరి రాములు ఆదివారం బీపీ పెరిగి మెదడులో రక్తనాళాలు పాడయి పోవవడంతో అతనికి పక్షవాతం వచ్చి కరీంనగర్‌లోని సన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హాస్పిటల్ ఖర్చులు పెట్టుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతల సహాయం కోరగా ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షులు అబ్బు సతీష్ దాతల సహాయంతో ఆదివారం బాధితులకు రూ.10వేల ఫోన్ పే ద్వారా అందించారు. ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షులు అబ్బు సతీష్ మాట్లాడుతూ.. ముప్పనపల్లి సహాయనిధి టీం ఇప్పటివరకు చాలామందికి లక్షల్లో ఆర్థిక సహాయం చేశామని అన్నారు. ఇకముందు కూడా ఆర్థిక పరిస్థితి బాగాలేని పేదలకు ముప్పనపల్లి సహాయ నిధి టీం అండగా ఉంటుందని అన్నారు. అలాగే ఇప్పటివరకు పేదలకు సహాయం అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

### - పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:

47వ డివిజన్ నుండి కాంగ్రెస్ నాయకులు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 100 మంది వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి కండువా కప్పి సాదారంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్ని



కల్లో అందరు కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించు కోవాలని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జెరిపోతుల వెంకటేష్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, సల్లూరి నాగేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు భూషపాక శ్రీను ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, శోభనబోయిన బిక్షపతి, విద్యార్థి విభాగం అధ్యక్షులు సిలువేరు కిరణ్‌ప్రసాద్, బూత్ కో కన్వీనర్ సాజిద్, మైనార్టీ అధ్యక్షులు దార్ల రాజ్‌కుమార్, కార్మిక విభాగం అధ్యక్షులు ఒగ్గుల భద్రయ్య బాలాజీనగర్ కమిటీ అధ్యక్షులు మాతంగి స్వామి, తెలంగాణ ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కక్కిరాజ్, బూత్ కో కన్వీనర్ కర్రె రమేష్, శాంతినగర్ కమిటీ మాజీ అద్యక్షులు ఎర్ర శ్రీను, బూత్ కో కన్వీనర్ కర్రె రమేష్, శాంతినగర్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎర్ర శ్రీను, బూత్ కో కన్వీనర్ పూల నర్సమ్మ తదితరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలపై జిడబ్ల్యుఎంసి ఉక్కుపాదం

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు జిడబ్ల్యుఎంసి అడిషనల్ డైరెక్టర్ బి.వెంకన్న

పోచమ్మ మైదాన్, జనవరి 21, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరంలో అనుమతులు లేకుండా అనధికారిక నిర్మాణాలు చేసినా, టిఎస్ బిపాస్ లోని నిబంధనలు ఉల్లంఘిచిన వారిపై



కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ మహా నగర పాలక సంస్థ అడిషనల్ డైరెక్టర్ బానోతు వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా జిడబ్ల్యు ఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు ఆదివారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎన్ఎన్ నగర్, బిఆర్‌నగర్‌లలో నాలాను ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఆక్రమించుకుని నిర్మించిన ప్రహరీ గోడలు



పునా దులతో సహా పట్టణ ప్రణాళిక అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా జిడబ్ల్యుఎంసి అడిషనల్ డైరెక్టర్ బి.వెంకన్న మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్‌లో టిఎస్ బిపాస్‌లో అనుమతి పొందిన తదుపరి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా ఎఫ్టిఎల్ బఫర్ జోన్లలో ప్రభుత్వ భూములు, నాలాలు ఆక్రమించుకుని చేసిన అక్రమ నిర్మాణాలు తొలగించడంతో పాటు మున్సిపల్ చట్టం ప్రకారం నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిబిఓ అనిల్, బిఐ అన్వేష్, పట్టణ ప్రణాళిక డిఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ నగరంలో వీధి కుక్కల స్వైర విహారం

### పిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు

పోచమ్మ మైదాన్, జనవరి 21, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరంలో వీధి వీధిలో కుక్కలు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు భయ భ్రాంతులకు గురి చేయడమే కాకుండా ప్రాణాలు తీస్తు న్నాయి. పత్రికా పరంగా మీడియాలో ఎన్ని కథనాలు వచ్చినా సంబంధిత అధికారులలో కాస్తయినా చలనం లేకపోవడం గమనార్హం. పసి పిల్లలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగి నపుడు మాత్రమే స్పదించేలా ప్రభుత్వ యంత్రా ంగం వ్యవహరిస్తున్నది. గతంలో ఇలాంటి సంఘటన లు ఎన్నో జరిగినప్పటికి అధికారుల తీరు ఏ మాత్రం మారలేదని నిస్సందేహంగా చెప్పవచ్చు. పసిపిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించు కోని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసు కోవడంలో ఉన్నతాధికారుల ఉదాసీనత చూపడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో మరో సంఘటన నగరంలో భయాందోళన కలి గించింది. ఆదివారం భారత్ గ్యాస్ కార్యా లయం వద్ద 21వ డివిజన్‌లో వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేసూనత ఆడు కుంటున్న ఇద్దరి పిల్లలపైన విచక్షణా రహితంగా దాడి చేశాయి. ఇందులో అలీ అక్బర్ ఆరేండ్ల బాలుడి తలమీద తీవ్ర గాయం అవగా, అనస్ అనే బాలుడి చేతుల మీద గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ వారిని ఎంజిఎంకు తరలించారు. ఈ సంఘటపై స్థానికులతో పాటు



ప్ర జా న ం ఘ ా ల తీవ్రంగా మండి పడుతున్నాయి. ఇకనైనా జిడబ్ల్యుఎంసి కమిషనర్ చొరవ తీసుకుని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిద్ర పోతున్న అధికారులను తట్టి లేపేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలతో పాటు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కోటి ఒత్తులతో మహా అఖండ దీపం

### ధర్మ సేవకులు గందె నవీన్ గుప్తా

పోచమ్మ మైదాన్, జనవరి 21, ప్రభాతవార్త

అయోధ్య రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న శుభతరుణంలో శ్రీరాముని ఆశీస్సులతో వరంగల్ మహా నగరంలోని 28వ డివిజన్ చౌరస్తా ప్రాంతంలో సాయంత్రం ఆధ్యాత్మికవేత్త గందె నవీన్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీరామ భక్త బృందంచే అంత్యంత నియమ నిష్టలతో తయారు చేసిన కోటి ఒత్తుల అఖండ జ్యోతిని వెలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య రామ మందిరంలో బాలరాముని



విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న శుభ తరుణంలో నగరంలోని ప్రజలందరూ భక్తి శ్రద్దలతో తమ ఇంట్లోనే వీలైన వారు 108 సార్లు శ్రీరామ నామం జపిస్తూ జ్యోతిని వెలిగించి శ్రీరామ కృపకు పాత్రులు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం ఎందరో కరసేవకుల ప్రాణ త్యాగాల రూప కల్పనే ఈ భవ్యశ్రీరామ జన్మ భూమి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండా నమ: శివాయ, లూటి కొండ రామారావు, తోట శంకర్ రావు, బీరవెల్లి విజయ్ కుమార్, రాముల సురేష్, మంచాల నాగరాజు, శంకర్ సింగ్, శ్రీరామ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.




# మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

ఐనవోలు,ప్రభాతవార్త



ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి వారాంతపు జాతరకు ఆదివారం భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలి రావడంతో సందడిగా మారింది. శనివారం సాయంత్రం నుంచే భక్తులు వచ్చి ఆలయ ప్రాంగణంలో విడిది చేయడంతో ఆలయ పరిసరాలు భక్తులతో పోటెత్తింది. మకర సంక్రాంతి స ందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన బ్రహో ్మత్సవాలు ముగిసినా భక్తుల తాకిడి తగ్గడం లేదు. స్వామివారికి ఉదయం మేలుకొలుపు తర్వాత శైవాగమమ పద్దతిలో అర్చకులు అభిషేకాలు, కల్యాణం, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో నజర్, చెలక పట్నాలు వేసి బోనం వండి స్వామి వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మొక్కుల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు భక్తులు ఒడి బియ్యం, వస్త్రాలు, ముత్తైదు సామగ్రిని ముట్టజెప్పారు. కొంతమంది భక్తులు ముడుపులు కట్టారు. కొందరు స్వామివారి రథసేవను నిర్వహించారు. రథంలో ఉత్సవ ఉగ్రహాలను పెట్టి ఆలయం చుట్టూ లాగుతూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు.

# సీఎం రిలీఫ్‌ఫండ్ అందించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త- సుబేదారి:

పట్టణంలోని 61వ డివిజన్ బాబు క్యాంప్, సిదార్థ నగర్ కేయూకు చెందిన పెండ్యాల మౌనిక ఆపరేషన్ చేయించు కోవడానికి నీమ్స్ హాస్పి



టల్‌లో చికిత్స నిమిత్తం చేరడం జరిగింది. హాస్పి టల్ వైద్యులు ఆమె వైద్య ఖర్చులకు ఐదు లక్షలు ఖర్చు అవుతాయని చెప్పడంతో బాధితులు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి తమ సమస్యను విన్నవించగా వెంటనే వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 2లక్షల50వేల రూపాయల వైద్య ఖర్చుల కొరకు మంజూరు చేసి పెండ్యాల మౌనికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, యువజన కాంగ్రెస్ నేషనల్ డెలిగేట్ టి.సాగరిక, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రమాకాంత్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకూష్, నాయిని లక్ష్మారెడ్డి, తౌటం రవీందర్, లక్ష్మణ్, తిరుపతి, మహమ్మద్ గౌస్, పాషా, మనోహర్, లింగమూర్తి, అభినవ్, రేవతి, రజిత, అనిత, అనూష, తదితరులు పాల్గొన్నారు.


# డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన డాక్టర్ పోలా నటరాజ్

పోచమ్మ మైదాన్, జనవరి 21, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ జెపిఎస్ రోడ్డులో డాక్టర్ రాజ్ డెంటల్ క్లినిక్‌ను డాక్టర్ పోలా నట రాజ్, సంరక్ష మల్టీ స్పెషా లిటీ హస్పిటల్స్ డైరెక్టర్‌లు హాజరై ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ దవళగర్ ఎండిఎస్, క్లినిక్ సిబ్బందికి ప్రత్యే కంగా శుభాకాంక్షలు తెలిపారు.

జనగామ వార్త



# గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని వినతి

*జనగామ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :*

దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యాన్ని నిర్మించింది డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకుండా అవమానిస్తున్నారని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా.జేరిపోతుల పరుశరామ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న గత ప్రధానులు, ముఖ్యమంత్రి ప్రభుత్వ అధికారులు అంబేద్కర్ చిత్రపాన్ని పెట్టకుండా జాతీయజెండాను ఎగురవేశారని, ఈ అంశాన్ని



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి ప్రభుత్వం దీనిపై సర్క్యులర్ తీసుకవచ్చి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీచేయాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, మల్లురవి లకు హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందచేయడం జరిగిందని తెలిపారు. గతంలో న్యాయస్థానం జిల్లాపరిషత్ పోలీస్‌స్టేషన్‌లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం వల్ల ఆమరణ నిరాహారదక్షను అంబేద్కర్ విగ్రహం వద్దచేయగా ప్రజాప్రతినిధులు, అధికారులు దీనిని అమలు జరిగేలా చూస్తామని జనగామ జిల్లా కలెక్టర్ సర్క్యులర్ జారీచేయడం జరిగిందని ఆవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆదేశాలు ఇచ్చినప్పుడే అమలు జరుగుతుందన్నారు. ఆళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాపై జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లాలోని గీతానగర్‌లో ఉన్న ఏబీవీ ఉన్నత పాఠశాలలో, వడ్లకొండ ఉన్నత పాఠశాలలో జనవరి 21న ఫారం-6కు సంబంధించి కొత్త ఓట్ల నమోదు ప్రక్రియపై ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లకు సూచనలు చేశారు. ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నకిలీ ఓటర్లను గుర్తించి జాబితానుంచి తొలగించాలన్నారు. అలాగే ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కురుమలు అన్నిరంగాలలో రాణించాలి

*జనగామ రూరల్, జనవరి 21 ప్రభాతవార్త :*



కురుమలు అన్ని రంగాలలో రాణించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం అన్నారు. జనగామ జిల్లా వడ్లకొండ గ్రామ కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కురుమలు అన్నిరంగాలలో రాణించాలని, విద్య, ఉపాధి, రాజకీయ సామాజిక ఆర్థికరంగాలలో బలోపేతం కావాలని వీటితోపాటు సమాజ సేవలో కూడా ముందువరుసలో ఉండాలని యువతను కోరారు. కార్యక్రమంలో కురుమసంఘం అధ్యక్షులు గొరిగె యుగేంధర్, మోటో ఎల్లయ్య పెద్దకురుమ, గౌరవ అధ్యక్షులు గొరిగె రమేష్, మోటె సత్యం, మోటె రాజు, జి.కుశాకర్, బి.సత్తయ్య, కె.రమేష్, జూకంటి రాజు, అశోక్, రవి, యల్లేశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరునమోదు పోలింగ్‌స్టేషన్‌లను తనిఖీచేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

*పాలకుర్తి, జనవరి 21 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఆదివారం ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను మండలకేంద్రంలోని పలు పోలింగ్‌స్టేషన్‌లను ఆర్ఓ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని తనిఖీచేశారు. ఈసందర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

*తరిగొప్పుల, జనవరి 21 ప్రభాతవార్త :*



మండపలరిధిలోని బొంతగట్టునాగారం, బొత్తలపర్రె గ్రామాల శివారులో గల ఏడుపోచమ్మల గుడి వద్ద వెలసిన సమ్మక్క సారలమ్మ వనదేవతల ఆలయ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడుగా కేశిరెడ్డి సురేందర్‌రెడ్డి, చైర్మన్ సభావట్‌రాజు, వైస్‌చైర్మన్ నామ్ శ్రీనివాస్, డైరెక్టర్లు కుర్రె ప్రశాంత్, కర్ణకంటి సాంబరాజు, భూక్య సుమన్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ సభావాట్ రాజు, వైస్‌చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి నెలలో 21నుంచి 24వ తేదీ వరకు జరిగే జాతర భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా పనులు జరిపిస్తామని, ఎన్నికకు సహకరించిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య జూంలాల్, సర్పంచ్‌లు కమలా రవి, ఇరుమళ్ల బాలమణి, సభావత్ కాళీ, నంద్యానాయక్, భూక్య తిరుపతి, మాజీ చైర్మన్ కుర్రె మల్లయ్య, నామ్ బాలయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన కొమ్ముసాయి


*దేవరుప్పుల, జనవరి 21 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు కొమ్ముసాయి ఆదివారం హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో స్త్రీ శిశు అభివృద్ధి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## నేడు మండల కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమం

*పాలకుర్తి, జనవరి 21 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో అయోధ్యలో దశరథుని కుమారుడు శ్రీరాముని అత్యంత పవిత్రమైన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా మండలకేంద్రంలో వర్తక వ్యాపారసంఘం ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రామభక్తులు, హిందూ బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొని అన్నదానం స్వీకరించాలని కోరారు.

## ఓటరు నమోదుప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో

*రఘునాథపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :*



18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుజాబితాలో పేరు నమోదు చేసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రైమరీ స్కూల్ వద్ద నిర్వహించిన ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపును ఆయన పరిశీలించారు. జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని క్షేత్రస్థాయిలో ఓటరు నమోదు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆయనవెంట తహసీల్దార్ పురం యుగంధర్, నాయని కవిత ద్యావర దీప, వాతల శారద తదితరులు పాల్గొన్నారు.

## భూక్య సంగుడు కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందచేత

*దేవరుప్పుల, జనవరి 21 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలంలోని బోడబండ తండాకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకుడు భూక్య మల్లేశ్ తండ్రి భూక్య సంగుడు శనివారం రోజు మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి కార్యకర్తలతో కలిసి ఇంటికి వెళ్లి సంగుడు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, రెడ్డిరాజుల రమేష్, రామచంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు యు.ఉప్పలయ్య, బి.యాకస్వామి, బి.బారాజు, ఎన్.చిన్నవెంకన్న, టి.వెంకన్న, ఆర్.మల్లయ్య, కె.అశోక్, సిహెచ్.ఐలయ్య, ఎల్.రాజా, ఆర్.ఐలయ్య, పి.సోమ, మంగ్యానాయక్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, గ్రామ యూత్ అధ్యక్షుడు తోటకూరి సందీప్, యూత్ నాయకులు పి.శేఖర్, ప్రవీన్,నిఖిల్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ వారసత్వం పుణికిపుచ్చుకుందాం

*జనగామ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :*

లెనిన్ వారసత్వం పుణికిపుచ్చుకుందామని కమ్యూనిస్టు శ్రేణులకు ఎంఎల్ పీఐ రెడ్‌ఫ్లాగ్ రాష్ట్ర నేత దొంతి రాజేష్‌కన్నా పిలుపునిచ్చారు. ఆదివారం పాలకురినత నియోజకవర్గం దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం స్టేజీ వద్ద ఉన్న షేక్‌బందగీ స్థూపం దగ్గర వీఐ లెనిన్ మహాశయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యంఎల్‌పీఐ రెడ్‌ప్లాగ్ మూడవ రాష్ట్ర మహాసభల సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. మహాసభలను లెనిన్ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల కమ్యూనిస్టు శ్రేణులకు మార్గదర్శి, ఆదదర్శనీయుడన్నారు. కమ్యూనిస్టు అందరూ నూతన ఉత్సాహంతో పనిచేయాలని రాజేష్‌కన్నా కమ్యూనిస్టు శ్రేయోభిలాషులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాన్యపు భుజేందర్, ఎండి.కాశీం, జిల్లా నాయకులు సారయ్య, ఎండి.పాషా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్

**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కళాశాల అధ్యాపక సిబ్బంది నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ గతంలో దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యేగా వున్నప్పుడు కళాశాల న్యాక్ గుర్తింపు కొరకు అందించిన సహాయ సహకారాలు గుర్తు చేస్తూ 2022లో కళాశాల న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు సాధించిందని తెలుపుతూ 2023-2024 విద్య సంవత్సరం నుండి 2032-33 వరకు పది



సంవత్సరాల పాటు స్వయం ప్రతిపత్తి అటానమస్ హోదా సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కళాశాల సాధించిన విజయాలను ప్రశంసిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్‌ను అభినందించారు. తాను కళాశాల అభివృద్ధి కొరకు, విద్యార్థిని విద్యార్థుల ప్రయోజనాల కొరకు ఎల్లప్పుడు ముందుంటానని తెలుపుతూ కళాశాలలో కావాల్సిన సదుపాయాలు ఏర్పర్చడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కళాశాల సిబ్బంది అందరిని అభినందిస్తూ కళాశాల అభివృద్ధి కొరకు మరింత కృషి చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.రమేష్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎ.శ్రీనాథ్, కంట్రోలర్ ఆఫ్ఎక్స మినేషన్ డా.ఐ.శివనాగశ్రీను, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.నరేందర్, డా.బి.విష్ణుకుమార్, జె.లకన్సింగ్, ఎల్.సత్యనారాయణ, డా.బి.రమేష్, డా.వి.పూర్ణచందర్ కార్యక్రమంలో హాజరు అయ్యారు.

## నర్సంపేట వార్త

### యోగా శిక్షణ తరగతులు ప్రారంభం



**చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త**
మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం యోగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. స్థానిక యోగా గురువు ముల్క ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణ తరగతులకు నర్సంపేటకు చెందిన సీనియర్ యోగా గురువు శిక్షకులు సదానందం బాపూజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇతని ఆధ్వర్యంలోనే 21 రోజుల పాటు శిక్షణ తరగతులు ఉంటాయని యోగా గురువు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజలను మేల్కొల్పుతూ ఆరోగ్యవంతులుగా చేస్తూ మానసిక ప్రశాంతత ఏకాగ్రత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. ఈ ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయం నాలుగున్న గంటలకు 7గంటల వరకు తరగతులు కొనసాగుతాయన్నారు. శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జాగృతి పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, నన్నుమాస కరుణాకర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఆసక్తి గల సభ్యులు 9908518938 ముల్క ఐలయ్యను సంప్రదించాలన్నారు.

# మార్కిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ ఆలోచనలు సజీవం

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసెంపెల్లిబాబు**

**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**
మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, ప్రపంచ విప్లవ స్ఫూర్తిప్రధాత లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లుఅర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు విప్లవ నిర్మాత లెనిన్ అని కొనియాడారు. లెనిన్ నాయకత్వంలో జరిగిన రష్యా విప్లవం ప్రపంచ చరిత్రపై ప్రభావం పడిందని అనేక విముక్తి పోరాటాల స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రపంచ గమనానికి సోషలిజమే ప్రత్యామ్నాయం తప్పా మరే మార్గం లేదని అన్నారు. అక్టోబర్ విప్లవం కార్మిక కర్షక ఐక్యత పునాదిపై నిర్మించబడిందని ఈ కార్మిక, కర్షక ఐక్యత ఆధారంగానే తర్వాత కాలంలో వలసవాదానికి అర్థవలస వాదానికి వ్యతిరేకంగా సమీకరణలు జరిగాయని అక్టోబర్ విప్లవం అడుగుజాడల్లోనే మూడు దశాబ్దాల తర్వాత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో అత్యంత ప్రభావవంతమైన చైనా విప్లవం నడిచిందని వియత్నం కొరియాలలో విప్లవాలు వాటిని అనుసరించే జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో



పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు కలకోటి అనిల్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, జగన్నాథం కార్తిక్, ఉదయగిరి నాగమణి, బి.లక్ష్మి, గణిపాక ఇందిరా, విలియం కేరి, యాకలక్ష్మి, నరసింహరాములు ఐటిపాముల వెంకన్న, పైసా గణేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమించాలి



**దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త**
లెనిన్ ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మండలంలోని గిర్నిబావి జీఆర్‌పి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం అమరజీవి లెనిన్ శత వర్ధంతిని ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గ సామాజిక పోరాటాలే సమసమాజ మార్పుకు దోహదమన్నారు. సమసమాజ పాలన కోసం లెనిన్ పోరాటం చేశాడన్నారు. ప్రపంచంలో దోపిడి, పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా కష్టజీవుల రాజ్యం కోసం వర్గపోరాటాలే ఏకైక శరణ్యమని నిరూపించిన మహనేత లెనిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద రవి, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, మహ్మద్ రాజసాహెబ్, సుంచ జగదీశ్వర్, సింగతి మల్లికార్జున్, కందికొండ కుమారస్వామి, గుగులోతు అరుణ్ నాయక్, జన్ను రమేష్, దామ సాంబయ్య, ఉడుత గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### జడ్పిచైర్ పర్సన్‌కు స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**
జిల్లా జడ్పిచైర్‌పర్సన్ గండ్రజ్యోతి భూపాలపల్లి నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వరస్వామి దర్శనానికి పాదయాత్రతో వెళుతున్న క్రమంలో నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజినికిషన్‌లతో పాటు పట్టణ మండల పార్టీ శ్రేణులు పాల్గొని స్వాగతం పలికారు.

### బియ్యపు గింజపై భవ్యమందిరం





**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**
అయోధ్యలో రామమందిర నిర్మాణ ప్రారంభోత్సవ శుభసందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన జాతీయ అవార్డు గ్రహిత మైక్రో ఆర్టిస్టు శ్రీరామోజు జయశంకర్ రామయ్యకు ఉడుతా భక్తిగా బియ్యపు గింజపై రామమందిరపు రేఖాచిత్రాన్ని రెండు రోజులుగా శ్రమించి చిత్రీకరించినట్లు జయశంకర్ తెలిపారు. అంతేకాకుండా వచ్చని వృక్షాన్ని. జయరామ్ అనే నామస్మరణాన్ని హిందిలో లిఖిచి రామయ్యపై తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ మాట్లాడుతూ ఈ తరం ప్రజలంతా రామయ్య మందిర ఆవిష్కరణను వీక్షించడం దేశప్రజల అదృష్టమన్నారు. రామయ్య ఆశిస్సులతో దేశ ప్రజలంతా సుఖసంతక్షషాలతో జీవించాలని భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా కొనసాగాలని జయశంకర్ ఆకాంక్షించారు.

### సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాకతీయ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తిమ్మంపేట, వెంకటాపురం గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్‌పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎం జన్‌ధన్ యోజన, సురక్షభీమా యోజన పీఎం. జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన, పీఎం స్వానిధి యోజన పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, డాక్టర్ పృధ్విరాజ్, పంచాయతీకార్యదర్శి రమేష్, డీపీఎం ప్రభాకర్‌రెడ్డి, ఏఎన్ఎం ప్రేమలత, సత్యం, అంగన్వాడీ టీచర్, అరుణ, సీఏలు రడం కవిత, కొనకటి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.



### నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక

**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**



తెలంగాణ పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా శాఖ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అపరావపు కుమారస్వామి, అసోసియేట్ అధ్యక్షులుగా కోయిల సుజాత, ఉపాధ్యక్షులుగా జవాజి స్వరూప, ప్రధాన కార్యదర్శిగా కడగండ్ల వనజ, కోశాధికారిగా తుర్స యాదలక్ష్మి, సహాయ కార్యదర్శిగా ఉప్పుల దీక్షిత్, కోఆప్షన్ మెంబర్లుగా కే.విశ్వాస్, పీ.మణిశర్మ, మహిళా అధ్యక్షురాలుగా పీ.సుభద్రలను ఎన్నుకున్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్ మృతి

## - నివాళులు అర్పించి పాడే మోసిన ఎమ్మెల్యే

**భూపాలపల్లి రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:**

సీనియర్ జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ (58) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టుగా కొనసాగుతున్న ఆయన ప్రతీ ఒక్కరి మన్ననలు పొందారు. అయితే, విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వారి ఇంటికి చేరుకొని





ప్రభాకర్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో సైతం పాల్గొని స్వయంగా పాడే మోశారు. ఇన్నాళ్లు జర్నలిస్టుగా కొనసాగిన ఆయన సేవలు ఎన్నటికి మరువలేనివని కొనియాడారు. జర్నలిజానికి తీరని లోటు ఆయన మరణమని పేర్కొన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి మన మద్యలో లేకపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. మరోవైపు వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, జర్నలిస్టులు సామంతుల శ్యామ్, సామల శ్రీనివాస్, ఎడ్ల సంతోష్, జల్ది రమేష్, కెక్కర్ల జగన్, అంబాల సంపత్, బండ మోహన్, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు బంగారు లాకెట్ బహూకరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి సికింద్రాబాద్‌లోని బోయినపల్లి వాస్తవ్యులు అబ్బరాజు లక్ష్మీవిజయ్‌కుమార్ ముత్యాల కెంపు బంగారు గుండ్లతో కలిగిన లాకెట్‌ను సమర్పించారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఆమె ముందుగా ఈ లాకెట్‌ను దేవస్థాన అదికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా అధికారులు దేవస్థానం అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహింప జేశారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేసి ప్రసాద వితరణ గావించారు. ఈ లాకెట్ విలువ రూ. 1,58,000లుగా ఉంటుందని దేవస్థాన అధికారులు వెల్లడించారు.

# రామాలయాల్లో ప్రత్యేక పూజలు

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:**



అయోధ్యలో సోమవారం బాలరాముడు ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షితలను అశోక్‌నగర్‌లో వేంచేసిన రామాలయంలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. జై శ్రీరామ్... జైజై శ్రీరామ్ అంటూ భక్తులు నినదించారు. అయోధ్యలో జరిగే ఈ ప్రతిష్ట మహోత్సవంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మీ, శిరీష, వసంత, పుష్పలత, పద్మ, రేఖ, రేణుక, లావణ్య, కుమారి, రజిని, చలమల్ల సత్యం, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి అయోధ్య ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన రంగా కిరణ్

**కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:**



జాగృతి అయోధ్య సన్నివేశాలతో రూపొందించిన ప్రత్యేక సంచికను ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, ఆర్ఎస్ఎస్ ఖమ్మం విభాగ్ కార్యవాహక చెవురి రామచంద్రరావులు ఆవిష్కరించారు. అయోధ్య సమస్య దాని పుట్టుపూర్వోత్తరాలు పరిష్కారం అయ్యే వరకు హిందువులు ఏ విధంగా పోరాటాలు చేశారు, ఉద్యమాలు ఏ విధంగా సాగాయి, కరసేవ కార్యక్రమాలు, వారు చేసిన త్యాగాలు సాధుసంతులు, వీహెచ్‌పీ ఉద్యమాన్ని ముందుండి ఏ విధంగా నడిపించిందనే అంశాలను తెలియపరుస్తూ ఈ సంచిక ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయుడు నాగేశ్వరరావు, చిలుకూరి రమేష్, నరేంద్రబాబు, చింతలచెర్వు శ్రీనివాసరావు, ధన్‌సింగ్, గొడుగు శ్రీధర్, కొండి ప్రభాకర్, సందీప్‌రెడ్డి, గోపమ్మలు పాల్గొన్నారు.

# వ్యాపారస్తుల ఆధ్వర్యంలో అన్నదానం

**కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:**

అమావాస్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం బస్టాండ్ ఎదురుగా ఉన్న వ్యాపారస్తులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పాల్గొని అన్నదానం చేశారు. నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శంకర్‌బాబు, కంభంపాటి రమేష్,గునిపాటి ఆనంద్, మిట్టపల్లి పాండురంగారావు, ఆబిద్, కొదుమూరి శ్రీనివాసరావు, మొరిశెట్టి భవాని ప్రసాద్, వెంకటేశ్వరరావు, నరేంద్రుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ సైన్స్ టాలెంట్ పరీక్షలో చిన్నారి ప్రతిభ

**పాల్వంచ, జనవరి 21 - ప్రభాతవార్త:**



ఈ నెల 20న యూనిఫైడ్ కౌన్సిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ టాలెంట్ పరీక్షలో ఆలిండియా మొదటి స్థానాన్ని పాల్వంచ మండలం జగన్నాథపురంకు చెందిన మాన్విక్‌రత్నం కైవసం చేసుకున్నాడు. నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో ప్రీ ప్రైమరీ చదువుతున్న చిన్నారి మంచి ప్రతిభ కనపర్చినందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# లెనిన్ పోరాట స్ఫూర్తి, తెగింపు ప్రపంచానికి ఆదర్శం

## - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

**కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:**



లెనిన్ అందించి పోరాట స్ఫూర్తి , తెగింపు ప్రపంచానికి నేటితరం కమ్యూనిస్టు నాయకులు, కార్యదర్శులకు స్ఫూర్తిదాయకం అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పేర్కొన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, సోషలిస్టు రాజ్య నిర్మాత లెనిన్ శత వర్ధంతిని ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నూరేళ్ల కిందట అస్తమించిన లెనిన్ మార్క్స్ సిద్ధాంతాన్ని మరింత ఆధునీకరించడమే కాక అమలు చేసి తొలి విప్లవం తీసుకొచ్చిన దీశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, మాతంగి లింగయ్య, అన్నెం లక్ష్మీనారాయణ, జాహెద్, రాము, లింగేష్, బాజోజు రవి, జే.శ్రీను, రజనీకుమార్‌లు పాల్గొన్నారు.

# గిరిజనతండాల్లో మారుమోగిన శ్రీరామస్మరణం

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:**

శ్రీరామ జగదభిరామా... ఓ రామ శ్రీరామ నీ నామం ఎంతో రుచిరా అంటూ ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల పెద్దతండా గ్రామంలో అయోధ్య రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సోమవారం అయోధ్య నగరంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా పురస్కరించుకొని శ్రీరాముని సన్నిధిలో చేరిన అక్షింతలన్నీ దేశ వ్యాప్తంగా అందరి ప్రజలకు చేరాలని ఆకాంక్షిస్తూ గిరిజన ప్రజలకు ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ బదావతవ్ రాంకోటి, ఎంపీపీ భూక్యా సోనా, లక్ష్మణ్, పెద్దతండా రామాలయ చైర్మన్ భూక్యా కిషన్, దుబు, గుగులోత్ రూప్లా నాయక్, అజ్మీరా మోహన్‌లు పాల్గొన్నారు.

# త్రివేణిలో మోటివేషన్ ప్రోగ్రాం

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 21 - ప్రభాతవార్త:**



మండలంలోని త్రివేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. మోటివేటర్‌గా ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, మూడుసార్లు గిన్నిస్‌బుక్ రికార్డు విజేత డాక్టర్ వంగీపురం శ్రీనాదచారి పాల్గొని పిల్లలకు జీవితంలో సాధించాల్సిన విజయాలను ఎలా సాధించాలో మెలకువలను తెల్పుతూ వివిధ రకాల వారి జీవిత చరిత్రలను వివరించారు. గత ఏడాది పదో తరగతిలో 10 జీపీఏలు సాధించిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, వీరేంద్ర చౌదరి, పాఠశాల సీఏసీ నటరాజ్, సీఆర్‌వో మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, రాంమూర్తి, మంజుల పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాల్వంచ అర్బన్, జనవరి 21 - ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణ శివారు ఆనందాపురం హిల్‌వ్యూ రిసార్ట్స్‌లో 1978 సంవత్సరంలో పదవ తరగతి, 1980లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అభిమానంతో పలకరించుకున్నారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఆటలు ఆడి పాటలు పాడి కామెడి స్కిట్స్‌లో అందరూ పాల్గొన్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి దాదాపు 80 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వ భాస్కర్, యాకూబ్ పాషా, సుభాని, రమేష్, సుందర్‌రాజన్, ఉషారాణి, రుక్మిణి, లోరా, రమేష్, సుందర్ రాజన్, ఇంటూరి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులకు వీరమాత సీతమ్మ

## -డిహెచ్‌పి ఆధ్వర్యంలో ఇంటింటికి దైవ మంగళద్రవ్యాలు అందజేత



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి21, ప్రభాతవార్త

ఓర్పుకు, సహనశీలతకు ప్రతీకగా నాటి నుండి ఏనాటికైనా భారతీయులకు సీతమ్మ వీరమాతగా వర్ధిల్లుతుందని దళిత హిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి సుగుణ అన్నారు. అయోధ్యలో జరిగే రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ దిగ్విజయం కావాలని దళిత హిందూపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి ఐదు దైవ మంగళకర ద్రవ్యాలైన పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, అయోధ్య అక్షింతల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యావత్ హిందువులు మర్యాద పురుషోత్తముని అఖండ రామ నామ పారాయణం స్మరిస్తూ సీతమ్మతల్లి త్యాగాలను ప్రతి భారతీయ మహిళ చాటాలని, హిందువుల స్వాభిమాన సంకేతానికి గుర్తుగా ఇంటింటా ఐదు జ్యోతులు వెలిగించాలని కోరారు. ఆద్యాత్మిక సేవలు తెలియని పేదలకు వికాస తరంగిణి జిల్లా కోశాధికారి కొండ్లె వెంకటేశ్వర్లు పూజా ద్రవ్యాలు అందజేసి దైవం ముందు అందరు సమానులే అని అద్యాత్మికమార్గంలో పయనించి ముక్తి పొందాలని సూచించారు. అనంతరం నేటి ప్రతిష్టాపన వేడుకలను స్వాగతిస్తూ డిహెచ్‌పి ఆధ్వర్యంలో పత్తిపాక హనుమాన్ మందిరం వద్ద పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి రాష్ట్ర కార్యనిర్వహాక్ గొర్రె చిట్టిబాబు, జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, సిరిపురం వీరన్న, మందుల మహేందర్, మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఉదయమ్మ, సాయిలమ్మ, రవి, దాసరి రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేట వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఆలయ అభివృద్ధి ప్రధాత



గార్ల, జనవరి21 ప్రభాతవార్త:

మండలంలోని మర్రిగూడెం గ్రామసమీపాన ఏడుకొండల వెంకటేశ్వరస్వామి స్వయాన వేటమార్గానా వచ్చి కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వేంకటేశ్వరస్వామిని ఆలయ అభివృద్ధి కాంక్షించి మహర్ధశకు పాటుపడిన స్వామిభక్తులు రాంపురం గ్రామానికి చెందిన అమెరికాలో స్థిరపడిన పులిగోపాలరెడ్డి ప్రమీలరెడ్డి దంపతులు జర్మనిలో ఉంటున్న తమకోడలు తాన్యతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. గతయేడాది 1కోటి 5లక్షలు ప్రకటించి ఆలయ అభివృద్ధి చేసిన విషయం విధితమే. అమెరికా వెళ్ళే సందర్భంగా స్వామివారిని దర్శించుకోవాలని పులి గోపాల్‌రెడ్డి, ప్రమీల రెడ్డి దంపతులు, కోడలు తాన్య, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహింఆచరు. అనంతరం ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి సభ్యులతో కలిసి ఆలయఅభివృద్ధిని పర్యవేక్షించారు. ఈసందర్బంగా రక్షణ ఇనుపజాలి ఏర్పాటుకు 1లక్ష50వేల రూపాయలు ప్రకటించి వెంటనే పనులు ప్రారంభి పూర్తిచేయాలని వారు సూచించారు. అమెరికా, జర్మని నుండి మేము ప్రతి సంవత్సరం వచ్చి స్వామివారిని దర్శించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, కమిట సభ్యులు మేకల వెంకటేశ్వర్లు, ప్రముఖులు, భక్తులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, సత్యనారాయణరెడ్డి దంపతులు, యలమరెడ్డి కృష్ణారెడ్డి, దాతల కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

# శ్రీసీతారామ చంద్రస్వామి పుష్పాభిషేకానికి ముస్తాబు



గార్ల, జనవరి21 ప్రభాతవార్త:

నేడు అయోద్య రామమంధిరంలో శ్రీసీతారామచంద్రస్వామి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో అయోద్య రామమందిర ప్రాణప్రతిష్ఠ అహ్వానకమిటి ఆద్వర్యంలో శ్రీసీతారామ చంద్రస్వామికి పుష్పాభిషేకానికి వర్తకసంఘ భవనం ముస్తాబుచేశారు. ఈసందర్బంగా కమిటి సభ్యులు మాట్లాడుతు అయోద్య రామమంధిరంలో శ్రీసీతారామ చంద్రస్వామి ప్రాణప్రతిష్ట శుభకార్యక్రమం సందర్బంగా స్థానిక వర్తకసంఘ భవనంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తులు పుష్పాభిషేకం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈప్రాణ ప్రతిష్ట వేడుకను పురష్కరించుకొని ప్రతి ఒక్క హిందుకుటుంబం ఇంటిని శుభ్రం చేసుకొని కుటుంబ సభ్యులు ఇంటి పూజామంధిరంలో దీపాలు వెలిగించి దీపారాధనతో పుజలు చేసి నైవేద్యం పెట్టి పండును ఘనంగా జరుపుకోవాలన్నారు. అనంతరం వర్తక సంఘ భవనంకు తమ వెంట పూలు తెచ్చుకుని స్వామివారికి పుష్పాభిషేకం చేసి దర్శించుకొని ప్రసాదం స్వీకరించాలని సూచించారు. మద్యాహ్నం 2గంటలకు శ్రీసీతారామ చంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించడం జరుగుందని ప్రతి కుటుంబం స్వామివారి శోభయాత్ర వేడుకల్లో మగవారు తెలుపురంగు, మహిళలు పసుపురంగు దుస్తులు ధరించి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. సాయంత్రం ఇంట్లో 5దీపప్రమీదలు వెలిగించాలనిముస్తాబు కార్యక్రమంలో కమిటి సభ్యులు, తదితరులున్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## సినిమా డైరెక్టర్‌పై కేసు నమోదు చేయాలి

మరిపెడ, జనవరి21, ప్రభాతవార్త



గుంటూరుకారం సినిమా డైరెక్టర్‌పై కేసు నమోదు చేయాలని సిపిఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలకేంద్రంలో ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు ఐ వి లెనిన్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతి, కార్మిక, కర్షక కష్టజీవుల సూక్తులు, విప్లవ విరులు కామ్రేడ్ కారల్ మార్క్స్, లెనిన్‌లు భూస్వామ్య పెట్టుబడిదారి విధానాలకు ప్రత్యమ్నాయంగా కార్మిక కష్టజీవుల రాజ్యం స్థాపన కోసం తన జీవితాలను త్యాగం చేసిన గొప్ప మహనీయులను గుంటూరు కారం సినిమాలో విలన్‌గా చూపించడం దురదృష్టకరం అన్నారు. ఆ సినిమాలో నటించిన విలన్‌లకు కారల్‌మార్క్స్, లెనిన్ పేర్లను పెట్టడం దోపిడి విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కామ్యూనిస్టులను అవమానించడమే అన్నారు. ఈ సినిమాను సెన్సార్‌బోర్డు పరిశీలించకుండా నిర్లక్ష్యం చేయడం తగదని, ఇప్పటికైనా బోర్డు అట్టి విషయాన్ని పరిశీలించి సినిమాను నిషేదించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాలు మొదలయ్యాయని అవసరమైతే డైరెక్టర్లు ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి

మరిపెడ, జనవరి21, ప్రభాతవార్త



జిల్లాలోని వివిధ పాఠశాలల్లో నేడు జరుగబోయే చెకుముకి సంబరాలను విజయవంతం చేయాలని జనవిజ్ఞానవేధిక మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ విద్యార్థులను కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సుమారు 20వేల మంది పోటీ పరీక్షకు హాజరవుతున్నారని పెర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసమే ఈ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. 8,9,10 తరగతిలోని సైన్స్ సోషల్ అంశాలను జోడించి ప్రశ్నపత్రం ఉంటుందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ పోటీ పరీక్షలకు అర్హులన్నారు. సైన్స్ సంబరాలను విజయవంతం చేసేందుకు సైన్స్ ప్రేమికులు, సైన్స్ ఉపాద్యాయులు, పాఠశాల ప్రధానోపాద్యాయులు కృషిచేయాలని తెలిపారు.

## మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న కాంగ్రేస్ నాయకులు

గార్ల, జనవరి21 ప్రభాతవార్త:

ములుగు జిల్లా మేడారంలోని వనదేవతలు సమ్మక్క సారలమ్మ,లను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,తో మండల నాయకులు దర్శించుకున్నారు. ఈసందర్బంగా వనదేవతలకు బంగారం సమర్పించుకొని తమ మొక్కులను చెల్లించుకొని దర్శించుకున్నారు. ఇల్లందు నియోజకవర్గం మరింత అభివృద్ధి, మంచి సుపరిపాలన అందించేలా అనుకూల పరిస్థితులు సమకూర్చాలని కోరుకున్నారు. కాంగ్రేస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా ఎస్సి సెల్ కన్వినర్ బాపనపల్లి సుందర్, మండల నాయకులు గుగులోత్ హరి, టిపిసిసి సోషల్ మిడియా మండల కోఆర్డినేటర్ గుడి చుట్టు నవీన్‌యాదవ్, రామకృష్ణ, తదితరులు వారి వెంట ఉన్నారు.



## గోసేవ అత్యంత పుణ్యప్రధం

నెల్లికుదురు, జనవరి 21, ప్రభాతవార్త



గోమాత రక్షణ, సేవ, పూజ అత్యంత పుణ్యప్రధం, గోమాతకు నమస్కరిస్తే సమస్త దేవలను పూజించిన పుణ్యం కలుగుతుందని, గోమాతకు ఆహారం పెడ్తే సమస్త దేవతలకు ఆహారం అందించిన పుణ్యం, గోమాతకు ప్రదక్షిణము చేస్తె భూమండలం అంతా ప్రదక్షణము చేసినంత ముక్తి కలుగుతుందని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, గోశాలకు స్థల సహకారం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పార్వతమ్మగూడెం శివారులో నిర్వాహకులు అందెం శ్రీధర్, అలి మధులు ఏర్పాటుచేసుకున్న కన్యకపరమేశ్వరీ గోశాలను స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, నెల్లికుదురు, పార్వతమ్మగూడెం సర్పంచ్‌లు బీరవెళ్ళి యాదగిరెడ్డి, వరుపాటి రుక్మిణీవెంకట్‌రెడ్డి, ఎంపిటీసీలు వెన్నాకుల వాణీశ్రీనివాస్, పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్మాకి నాగయ్యశాస్త్రి, ప్రభాకర్ గౌడ్, వెన్నాకుల చిన్న శ్రీనివాస్, సుధాకర్, గడ్డం అరుణ్‌కుమార్, ఆరేపల్లి సోమయ్య, ప్రవీణ్, బచ్చు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మహిళ నేతకు పరామర్శ

నెల్లికుదురు, జనవరి 21, ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్ సతీమణి, బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు విజయనిర్మల ఇటీవల రోడ్డు ప్రమాధంలో గాయాలై, అస్పత్రిలో చికిత్స తీసుకుని ఇంటికి వచ్చిన క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి పరామర్శించి, సంఘటన జరిగిన వివరాలను, ఆమే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, నాయకులు శ్రీపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, బిఆర్ఎస్ నైనాల గ్రామపార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, యాసం యాకయ్య, దండంపల్లి వెంకటసాయిలు, యాసం వెంకటేశ్వర్లు, కొమ్మనబోయిన యాకయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## హిందు భక్తిని చాటుకున్న ముస్లీంలు

ఇనుగుర్తి, జనవరి 21, ప్రభాతవార్త

నేడు ఆయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ముస్లీంలు కి.శే రబ్బాని కుమారులు ఇలియాస్, ఇంతియాజ్, రియాజ్‌లు తమస్వంత ఖర్చులతో శ్రీరాముని ఊరేగింపుకై పల్లకి తయారుచేయించిన పల్లకిని శ్రీలక్ష్మీ నరసింహాస్వామి దేవాలయంలో పూజారి కృష్ణమాచార్యులుకు అందించి హిందు భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీరామునికి పల్లకి భహుకరించే అవకాశం రావడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి పింగిలి రజితశ్రీనివాసన, వద్దిరాజు వెంకటేశ్వర్లు, పోతుల సంజీవరెడ్డి, నవనందుల శ్రీనివాస్, బాలాజీ, ఇలియాసన, పొన్నం కవిత, జడల యాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ్ మహాసభ మండల అధ్యక్షునిగా గంగాధర్‌యాదవ్

పెద్దవంగర, జనవరి21, ప్రభాతవార్త



తెలంగాణ యాదవ మహాసభ పెద్దవంగర మండల అధ్యక్షునిగా బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన గంగాధర్‌యాదవ్‌ను జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కేశబోయిన సుభాష్, కూకట్ల వీరన్న, ప్రధాన కార్యదర్శిగా జిట్టే రమేష్, సహాయ కార్యదర్శిగా వల్లాల బిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలకేంద్రంలోని సాయిగార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధిపై పలు విషయాలు చర్చించి సంఘం ఎజెండాను రూపొందించారు. యాదవులు అన్ని రంగాలలో రాణించాలని, రాజకీయాల్లో ఎదగాలని తెలిపారు. వ్యక్తిగత రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. అనంతరం సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షునిగా దృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాసాల సమ్మయ్య, పులిగిల్ల పూర్ణచందర్, కుమారస్వామి, పరమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సింహులపేట, జనవరి 21, ప్రభాతవార్త

ఆయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మండలంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో నేడు ప్రత్యేక పూజలను ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించి, సాయిత్రం 6గంటల నుండి శ్రీరాములు వారి విగ్రహాన్ని గ్రామంలో పురవీధులు గుండ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు అజయ్ అన్నారు.

## పొంగులేటిని కలసిన వడ్డెకొత్తపల్లి నాయకులు

పెద్దవంగర, జనవరి21, ప్రభాతవార్త




ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొదటిసారిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వచ్చిన నేపథ్యంలో వడ్డెకొత్తపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ తరుపున మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, మాజీ ఎంపిటిసి దంతాలపల్లి రవి, మాజీ సర్పంచ్ జాటోతు వెంకన్న, మండల వాసవిక్లబ్ అధ్యక్షుడు మాలే మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

## కెజికెయస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దవంగర, జనవరి21, ప్రభాతవార్త



పెద్దవంగర మండల పోలీస్‌స్టేషన్ ఆవరణలో కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక ఎస్సై పిల్లల రాజు మండల కెజికెయస్ అధ్యక్ష, కార్యదర్శులు అనపురం రవిగౌడ్, యాకయ్యగౌడ్, సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ బాలాజీ, వీరన్న, సంఘం నాయకులు తండాల అయోధ్య, హరీష్, సతీష్, వెంకన్న, కమలాకర్, సత్యనారాయణ, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## యాదవసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లికుదురు, జనవరి 21, ప్రభాతవార్త



తెలంగాణ యాదవ మహాసభ 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అసంఘం మండల అధ్యక్షులు బొల్లు లింగమూర్తి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ చేతుల మీదుగా ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు, బిజెపి మండల అధ్యక్షులు రాజు, మేఖల శేషు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రాకేష్, మహాబాద్ పట్టణశాఖ అధ్యక్షులు పెరుగు వేణు, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిరంగంలో యువత రాణించాలి : ఎమ్మెల్యే

నర్సింహులపేట, జనవరి 21, ప్రభాతవార్త



స్వయం ఉపాధిరంగంలో యువత రాణించాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్నేహ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... యువత తాను ఎంచుకున్న రంగంలో లక్ష్యంతో ముందుకెళ్తూ, జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు రామకృష్ణ, లోక్య తండ ఉపసర్పంచ్ రామోజీ, నిర్వాహకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి

బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :



ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరలోనే అమలు చేస్తుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొన్నె గ్రామంలో దుర్గమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామస్తులతో కలిసి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమంకోసం అనునిత్యం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ఒక్కటేనని, వందరోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్‌పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ జిల్లెల్ల సిద్దారెడ్డి, సీనియర్ జిల్లానాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, జంగిటి విద్యానాథ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల ఆటవిడుపు
## క్యాంపింగ్ సైట్ వద్ద సందడి





గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త

దట్టమైన అటవీ ప్రాంతంలో అడవుల రక్షణ లక్ష్యంతో ఏర్పాటు చేసిన అటవీశాఖ క్యాంపింగ్ సైట్ వద్ద ఆ శాఖ ఉన్నతాధికారులు సందడి చేసారు. పరిహార అడవుల పెంపకం కార్యక్రమం (సిఎంపిఎ)లో భాగంగా ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేసిన క్యాంపింగ్‌సైట్ క్వార్టర్స్ ను ఈనెల 20న రాష్ట్ర అడిషనల్ పిసిసిఎఫ్ సువర్ణ భద్రాద్రికొత్తగూడెం సిసిఎఫ్ భీమానాయక్‌తో కలిసి అధికారికంగా ప్రారంభించారు. కొద్దిసేపు అక్కడే ఉండి క్యాంపింగ్‌సైట్ పరిసరాలను పరిశీలించారు. ఆ ప్రాంత అటవీ విస్తరణకు సంబంధించిన వివరాలను, చేపట్టిన పనులను అధికారులు ఆమెకు వివరించారు. సిఎంపిఎ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్‌లోని పలు రేంజిలలో ఎపిసిసిఎఫ్ చేపట్టిన రెండు రోజుల పర్యటనలో భాగంగా గూడూరు అటవీ సబ్‌డివిజన్ పరిధిలో కూడా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్లాయి అటవీ సెక్షన్‌లోని పులిమడుగు వద్ద ఏర్పాటు చేసిన క్యాంపింగ్‌సైట్‌ను ఎపిసిసిఎఫ్ ప్రారంభించారు. అడవుల రక్షణతో పాటు వన్యప్రాణుల రక్షణ, కలప స్మగ్లింగ్ నివారణ లక్ష్యంగా నిరంతర గస్తీ కొరకు పలు అటవీ రేంజిల పరిధిలో క్యాంపింగ్ సైట్లు, వాచ్ టవర్‌లో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందులో పులిమడుగు క్యాంపింగ్ సైట్ కూడా ఒకటి. ఇక్కడ రెగ్యులర్ అటవీ అధికారులతో పాటు బేస్ క్యాంపు సిబ్బంది కూడా విధులు నిర్వహిస్తుంటారు. దట్టంగా విస్తరించి ఉన్న అడవితో పాటు పక్కనే పులిమడుగు పేరుతో ఒక వాగు కూడా ప్రవహించడం ఈ క్యాంప్‌సైట్ ప్రత్యేకత. సుమారు రూ.20 లక్షల సిఎంపిఎ నిధులు వెచ్చించి నిర్మించినట్లుగా చెపుతున్న ఈ క్యాంపింగ్‌సైట్‌లో విధి నిర్వహణలో ఉండే అటవీ సిబ్బంది బస చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసారు. విద్యుత్ అవసరాల కొరకు సోలార్ సిస్టం కూడా ఏర్పాటు చేసారు. క్యాంపింగ్ సైట్‌లో వాగు కూడా ఉండడంతో ఈ ప్రాంతాన్ని ఉన్నతాధికారులు సందర్శించినప్పుడు ఆటవిడుపుగా ఉండేందుకు తాత్కాలికంగా ఎయిర్ బోట్‌ను అందుబాటులో ఉంచారు. కాగా క్యాంపింగ్ సైట్ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక అటవీ అధికారులతో కలిసి ఎపిసిసిఎఫ్ సువర్ణ కూడా కొద్దిసేపు ఆటవిడుపుగా బోటింగ్ చేసారు. గతంలో కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించిన పలువురు అధికారులు బోటింగ్ ప్రక్రియలో పాలు పంచుకున్నారు.

## పల్లె దవాఖానాకు గేటు కరవు అసంపూర్తిగా ప్రహరీ పనులు



గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త

ప్రభుత్వ నిర్మాణ పనులకు సంబంధించి చాలా చోట్ల కొంత నిర్లక్ష్యం చోటు చేసుకోవడం సహజంగా మారిపోయింది. నిర్ణీత గడువులోగా చేపట్టిన పనులను పూర్తి చేసి వాటిని ఉపయోగంలోకి తేవడంలో ఉదాసీనత కొనసాగుతోంది. సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పట్టింపు లేని ధోరణి కూడా ఇందుకు కొంత కారణం కాకపోదు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో విస్తరించి ఉన్న పలు గిరిజన గ్రామాల్లో వైద్య సేవల విస్తరణకు మట్టెవాడ గ్రామంలో ప్రభుత్వ పల్లెదవాఖానాను నిర్వహిస్తున్నారు. గతంలో ఉన్న సబ్‌సెంటర్ స్థాయిని ఇటీవల పల్లెదవాఖాన స్థాయికి పెంచి ఓ వైద్యాధికారిని కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ పల్లె దవాఖాన ద్వారా నిత్యం ఈ ప్రాంత గిరిజన ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ పల్లెదవాఖాన నిర్వహణ కొరకు ఎన్ఆర్‌హెచ్ఎం నిధులతో నూతనంగా భవన సముదాయాన్ని కూడా నిర్మించారు. ఆ తర్వాత ఆ భవనసముదాయానికి కాంపౌండ్‌వాల్ నిర్మాణం కొరకు పిఎంఎజెవై నిధులతో పనులు చేపట్టారు. అయితే కాంపౌండ్‌వాల్ నిర్మించి రోడ్డువైపు గేట్ ఏర్పాటు చేయకుండా వదిలేసారు. కాంపౌండ్‌వాల్ కూడా అసంపూర్తిగానే నిర్మించి వదిలేసారు. దీంతో కాంపౌండ్‌కు రక్షణ లేకుండా పోయింది. నిధులు సరిపోను లేక కొంత మేరకే కాంపౌండ్ వాల్ నిర్మించి గేటు ఏర్పాటులో జాప్యం చేస్తున్నారా అన్న విషయం తెలియకుండా ఉంది. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి గేట్ ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి మండల కమిటీల ఎన్నిక

*మునగాల, జనవరి 21 ప్రభాతవార్త*

మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పిల కమిటీలను ఆదివారం గ్రంథాలయ ఆవరణలో ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జి తురగంటి అంజయ్య మాదిగ, ఏపూరి రాజు మాదిగల ఆధ్వర్యంలో మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమా ర్పీఎస్ మండల అధ్యక్షుడిగా గుడిపాటి కనకయ్య మాదిగ, మండల అధికార ప్రతినిధిగా జిల్లేపల్లి లింగరాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంటగా లంజపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా గద్దల అశోక్, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, కత్తి శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా సురేపల్లి గోపి, పందిరి వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి కోటేష్, మౌలానా, మాతంగి నారాయణ, మొలుగూరి వెంకటేశ్వర్లు, రాంపంగు లింగయ్య, లంజపల్లి వీరబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, గంట అశోక్, నెమ్మాది రామారావు, లంజపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






## ఆర్యవైశ్యసంఘం నూతన కార్యవర్గం





గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త

ఆర్యవైశ్యసంఘం గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలను ఆదివారం గూడూరులో నిర్వహించారు. గత కార్యవర్గ పదవీకాలం గడువు ముగియడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నాళ్ల నర్సింహారావు ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన కొండూరు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా జూలూరు శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. పూర్వ అధ్యక్షుడు బొల్లం సాంబమూర్తితో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన వీక్షించేందుకు ఏర్పాట్లు

గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త

అయోధ్యలోని రామాలయంలో ఈనెల 22న నిర్వహిస్తున్న శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట వేడుకను భక్తులు తిలకించే విధంగా స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్యలో జరిగే ఈ కార్యక్రమం సందర్భంగా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు, హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో ఆరోజు ఉదయం లక్ష్మీనారాయణ స్వామి ఆలయం నుండి ద్విచక్రవాహనాలతో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి నుండి గంటపాటు రామనామ సంకీర్తన, హనుమాన్ ఛాలీస పఠనం చేపట్టడం జరుగుతుందని, ఆ తర్వాత ప్రత్యక్ష ప్రసారం ద్వారా రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట వేడుక వీక్షించిన తర్వాత అయోధ్య నుండి వచ్చిన అక్షితల పంపిణీ, ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుక సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి రావాలని కోరారు.

## ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సాయం

గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త

వచ్చే విద్యా సంవత్సరంలో వివిధ ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే ప్రభుత్వ పాఠశాలల టాలెంటెడ్ విద్యార్థులకు తమ సంస్థ ద్వారా సాయమందించనున్నట్లు ఎస్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల పూర్వ విద్యార్థి మోహన్ తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జై భారత్, జై విజ్ఞాన్ నినాదంతో నిర్వహిస్తున్న మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమాలలో భాగంగా ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో సైనిక్, మిలటరీ స్కూల్స్, ఏకలవ్య, టిజి సెట్, మోడల్ స్కూల్, ఇంటర్ సిఓఇ, పాలిసెట్‌లతో పాటు వివిధ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు రుసుముల పేమెంట్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ, ఫౌండేషన్ డిజిటల్ లైబ్రరీ యాక్సెస్, మెంటర్‌షిప్ లాంటి చారిటీ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతిభ గల విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం అందిస్తున్నామని, వారు తమ విద్యను పూర్తి చేసుకొని ఉద్యోగాలు సంపాదించుకునే వరకు అవసరమైన సలహాలు, సూచనలు, చేయూత ఇవ్వడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందని, అర్హులైన విద్యార్థులు మొబైల్ నంబర్ 7892782387 ద్వారా తమ సంస్థను సంప్రదించవచ్చని మోహన్ కోరారు.

## ఓటరు జాబితా రూపొందించేందుకు స్పెషల్ డ్రైవ్‌ను ఉపయోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి :

సవరించిన ధరఖాస్తును అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. ఆదివారం మండలం లోని బేతోల్, మల్యాల, చౌక్లతండా, కురవి, తాళ్లసంకీస గ్రామాలలో సందర్శించి బిఎల్ఓల పనితీరును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు నమోదు, సవరణకు అవసరమైన ఫారం-6,7,8 ఫారాలు బూత్‌స్థాయి అధికారుల వద్ద లభిసాయన్నారు. ఆన్‌లైన్ ద్వారా యాప్‌లలో నమోదు, పెండింగ్ లిస్ట్‌లను పరిశీలిస్తు వివరాలను అడిగి తెలుసు కున్నారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18సంవత్సరాలు నిండిన వారికి ఓటుహక్కు కల్పించేందుకు ధర ఖాస్తులు స్వీకరిస్తున్నామ న్నారు. సాధ్య మైనంత వేగంగా పెండింగ్ ధరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అది . కారులు క్షేత్ర స్థాయిలో పర్య టించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తూ అవ గాహన కల్పించా లన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు, తహశీల్దార్లు భగవాన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, నరేష్, బిఎల్ఓలు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తరువాయి :

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర (వీబీఎస్‌వై) నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో జరిగిన వీబీఎస్‌వై కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రాజ్‌కుమార్‌సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య కేంద్రమంత్రికి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం మంత్రి ఆర్కేసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అట్టడుగు వర్గాల ప్రజలకు మూడు కోట్ల ఇండ్లను నిర్మించిందని, అర్హులకు





ఆయుష్మాన్ భారత్ పథకం కింద చికిత్స పొందే వారికి 5లక్షల వరకు చెల్లిస్తోందని, ప్రతీ ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అంది స్తుందని, 2కోట్ల 36లక్షల విద్యుత్ కనెక్షన్లు అందించి నట్లు తెలిపారు. పీఎం ముద్ర యోజన పథకం కింద ఎటువంటి పూచీకత్తు లేకుండా ప్రతీ ఒక్కరికి జీవనోపాధి కల్పించే లక్ష్యంగా రుణాలను అందిస్తుందని, పీఎం స్వనిధి యోజన కింద చిరు వ్యాపారులకు, అలాగే స్టాండ్ అప్ ఇండియా కింద ప్రతి మహిళకు రుణాలు మంజూరు చేస్తుందని, గత పదేళ్లలో 24కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించినట్లు తెలిపారు. ప్రపంచంలోనే ఆర్థిక వ్యవస్థలో పదవ స్థానం నుంచి ఐదవ స్థానానికి చేరుకున్నామని, రానున్న కాలంలో మూడవ ఆర్థికశక్తిగా భారత్ అవత రిస్తుందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా స్వయం సహాయక బృందాల లబ్ధిదారులకు యూని యన్ బ్యాంక్ వారి మూడుకోట్ల రుణాల చెక్కును అందించారు. అలాగే మహాలక్ష్మీ అండ్ దివ్య జ్యోతి సమాఖ్య కింద ఎస్‌బీఐ వారి 2కోట్ల 50లక్షల చెక్కును అందించారు. ముద్ర లోన్‌కింద 40లక్షల విలువైన చెక్కును లబ్ధిదారునికి అందించారు. ఉజ్వలపథకం కింద అర్హులకు గ్యాస్ కనెక్షన్లను అందచేశారు. అనంతరం వరంగల్ నెహ్రూయువకేంద్ర ఆధ్వర్యంలో మైభారత్ రిజిస్ట్రేషన్లను చేపట్టారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా రూపొందించిన క్యాలెండర్లను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు) పర్మర్ పింకేశ్‌కుమార్, జిల్లా ప్రభరి ఆర్కే జీనా, యూబీఐ డీజీఎం సత్యనారాయణ, యూబీఐ ఏజీఎం ఎన్.శ్రీనివాస్, బీఆర్. నాయుడు, యూబీఐ జనగామ సీఎం చంద్రశేఖర్, కేంద్ర సమాచార అధికారి శ్రీధర్ సూరునేని, ఎన్‌వైకే అధికారి అన్వేష్‌చింతల, సర్పంచ్ అంబాల అంజ నేయులు, ఎంపీటీసీ రవి, జడ్పీటీసీ దీపికారెడ్డి, పాక్స్ చైర్మన్ మహేందర్‌రెడ్డి,



డీసీఎస్‌వో రోజారాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త- సుబేదారి:

కాజిపేట పట్టణంలోని 62వ డివిజన్ రెహమత్ నగర్‌లో చోటామసీద్ ఏరియాలో 50 లక్షల కార్పొరేటర్ ఫండ్‌తో డివిజన్ పలు అభివృద్ధి కార్యక్రమాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభిచారు. నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్మిమ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గంలోని మొట్ట మొదటి సారిగా మా 62వ డివిజన్లో జరిగే అభివృద్ధి



కార్యక్ర మాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిపిసిఎస్ డైరెక్టర్ మేరుగు రాజయ్య యాదవ్, రఫీ, కాజా, ఖుర్షద్, గౌస్, అజీముద్దీన్, హస్గర్, రఫీ, జలీల్, రసీదు, సర్వర్‌గౌస్, అత్తర్, జాంగిర్, డాక్టర్ శ్రావణ్, బొంద్యాల్, యాసిన్, చిన్న, రేవంత్, దొంగల కుమార్, బైరబోయిన రమేష్, బైరబోయిన అశోక్, కూకట్ల రమేష్, జక్కుల నవీన్, సత్యం, రవీంద్రచారి యాదగిరి, రజినేష్, అనిల్, బకం సరళ, సంపత్, నాయిని లోఅ్మరెడ్డి, అకూష్, సుంచు అశోక్, రంగు సుధీర్, రామ్‌కి, అశోక్, రమణాచారి, నరసింహచారి, ఆల్‌వింగ్ ఆఫీసర్లు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాధిత కుటుంబాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్య రాంసింగ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా ఈ రోజు దశ దిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధదవరెడ్డి రాంసింగ్ కుమారుడు వీరన్ననాయక్‌ని పరామర్శించారు. అనంతరం ఇటీవల మరణించిన భూక్య సాలమ్మ మరణించగా వారి కుటుంబాల సభ్యులైన దశ్రు, దేవ్‌సింగ్, వీరు, బాలు, సురేష్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షు రాలు గోపాల్‌నాయక్, నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం దొంతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాంసింగ్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన నీటి సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేపట్టి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గుర్తు చేశారు.



# నేడే అయోధ్యలో ఘనంగా రామప్రతిష్టాపన

### -మానుకోటలో ఆయోధ్య రామమందిర్ తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో శోభాయాత్ర

మహబూబాబాద్,జనవరి21,ప్రభాతవార్త



గత 500సంవత్సరాల క్రితం నుండి దేశ మంతా ఎదురు చూస్తున్న రామ విగ్రహ ప్రాణ ప్రతి ష్టాపన నేడు అయోధ్యలో జరుగ నుంది. ఈ సందర్భంగా ఆదివారం మహబూ బాబాద్ మున్సిపాలిటి పరిధిలో అయోధ్య రామమందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర స్థానిక రామమందిరం నుండి హన్మంతునిగడ్డ, బస్‌డిపో మీదుగా రైల్వేస్టేషన్ నుండి మార్వాడి బజార్ నుండి నెహ్రూసెంటర్ మీదుగా రామమందిరం వరకు సాగింది. గత రెండు రోజుల నుండి పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులే స్వయంగా శుభ్రం చేస్తూ తమ భక్తిని చటుకుంటున్నారు. ఈ రోజు మున్సిపాలిటి పరిధిలో ఉన్న అన్ని ఆలయాల్లో కుల,మతాలకు అతీతంగా ప్రత్యేక పూజలు, దీపారాధన ఉంటుందన్నారు. మార్వాడి బజార్‌లో ఉన్న ఆలయంలో మార్వా డిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. భక్తులందరు తమతమ ఇళ్లను శుభ్రం చేసుకొని అయో ధ్యలో అక్షింతలు పడిన తర్వాత ఇటీవల పంపిణీ చేసిన పూజిత అక్షింతలను తలపై చల్లుకొని ఆశీర్వ చనం చేసుకోవాల న్నారు. మామిడి తోర ణాలు గుమ్మాలకు కట్టుకో వాలన్నారు. పండుగ రోజుల్లో ముగ్గులు వేసు కున్న మాదిరిగా ఈ రోజు కూడా రంగు రంగుల ముగ్గులు వేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంట్లో ఐదు దీపాలు వెలిగించాలన్నారు. ఈ శోభాయాత్రలో ట్రస్ట్ జిల్లా బాధ్యులు, భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## జనవరి 23న మానుకోటకు తీన్మార్ మల్లన్న రాక

మహబూబాబాద్,జనవరి21,ప్రభాతవార్త



మహ బూబాబాద్ జిల్లాకేంద్రం లోని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్‌ను ఆయన నివాసంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 23న తీన్మార్ మల్లన్న మానుకోటకు రానున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎలక్షన్ కోసం నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రాడ్యుయేట్‌ను ప్రొత్సహించి ఓటుహక్కును ఎక్కువ మొత్తంలో వినియోగించుకునే విధంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసు కునేలా చూడా లని కోరారు. అనంతరం తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 23న మల్లన్నతో సమావేశం ఏర్పాటు కోసం గ్రాడ్యుయేట్లు, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మురళినాయక్ నియోజ కవర్గ పరిధిలో పెద్దఎత్తున సమావేశం ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము వేణు, క్యూ న్యూస్ జిల్లా రిపోర్టర్ ఇసంపెల్లి సాయికుమార్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు వీరభద్ర ప్రసాదం అందజేత

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ ప్రసిద్ధిగాంచిన వీర భద్ర ఆలయ ప్రసాదం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయ ఈవో కిషన్ రావు అందజేశారు. ఆదివారం వీరభద్ర బ్రహ్మోత్స వాలు విజయ వంతం రావడానికి భక్తుల సౌక ర్యాలు తన సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించి దేవస్థాన అర్చకులు వేద ఆశీర్వచనం అందించిన అనంతరం స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు ఆలయ ఈవో కిషన్ రావు అందించారు. ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ సిబ్బంది, అర్చకులను వివిధ శాఖల మండల అధికార ఘనమును బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసినందుకు మంత్రి పొన్నం అభినందించారు.